18-6-58

సంపుటం .. సంచిక 205 100987 రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

18-6-58 హైదరాబాదు బుధవారం సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

100987

రేవుకార్మికుల సమ్మె అనుచితమని నెహ్రూ

మనాలి, జూన్ 17

ప్రస్తుతం యిక్కడ ఉంటున్న ప్రధాని నెహ్రూకు రేవుకార్మికుల సమ్మె పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు. మద్రాసులో ఈ సమ్మె సందర్భంలో నిన్న ఉద్రిక్తత తలెత్తడం పోలీసులు కాల్పులు జరపవలసిరావడం ప్రధానికి చాలా విచారాన్ని కల్గించినది. దేశానికి చాలా అవసరమైన విదేశీ ఎక్స్ఛేంజి సాధనకై ఎగుమతుల్ని ఎక్కువచేస్తున్న ఈసమయంలో రేవు కార్మికుల సమ్మె ప్రారంభమై కావడం నెహ్రూకు చాలా అసంతృప్తిని కలిగించినట్లు తెలుస్తున్నది.

మున్సిపల్ సమ్మె విరమణ యత్నవైఫల్యం

బొంబాయి, జూన్ 17

మేయర్ శ్రీ మిరాజ్‌కర్ నేడు ఏర్పాటుచేసిన కార్పొరేటర్ల సమావేశం నాల్గురోజులుగా సాగుతున్న మునిసిపల్ పనివారి సమ్మె విషయమై ఎట్టి నిర్ణయానికీ రాలేకపోయింది. ఆసమ్మెవలన భారత దేశంలోని ప్రధాన నగరమైన బొంబాయిలోని సహజ జీవిత కార్యకలాపాలకు చాలా ప్రతిబంధకం ఏర్పడింది. నేడు నగరంలో జరిగిన రెండు కొట్లాటలలో 34 గురు సమ్మెదారులు గాయపడినారు. 27,500 మంది మునిసిపల్ పనివారిలో 8800 మందే నేడు పనిలోనికి వచ్చినట్లు కమీషనర్ అన్నారు. సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నది.

కాళ్ళులేని ఈ సమ్మె విఫలం అయితీరుతుందని శ్రీ పాటిల్

రేవు కార్మికులసమ్మె అక్రమమని కేంద్ర రవాణాలమంత్రి వివరణ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఖాయపు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ పి. చంద్రారెడ్డిచే జూన్ 16వ తేదిన రాజభవనంలో గవర్నర్ సదార్ ప్రమాణ స్వీకారం చేయిస్తున్నప్పటి చిత్రం.

బొంబాయి, జూన్ 17

"కాళ్ళులేని ఈ సమ్మె విఫలంకాక తప్పదు" అని రెండు రోజులనుండి సమ్మె చేస్తున్న రేవు కార్మికుల సమ్మెపై వ్యాఖ్యానిస్తూ కేంద్ర ట్రాన్సుపోర్టు మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

ఈ సమ్మె చేయడం న్యాయం కాదు. అందువలన ఈ సమ్మె విఫలం అయి తీరుతుంది అని శ్రీ పాటిల్ అన్నారు.

రేవు కార్మికుల డిమాండ్లలో ప్రభుత్వం నిరాకరించిన వేవీలేవని ఆయనన్నారు. "జూలై 17 వరకూ వేచిఉండాలని అఖిల భారత రేవు కార్మికుల ఫెడరేషన్‌ను కోరడంలో ప్రభుత్వం ఏమి నేరం చేసింది?" అని శ్రీ పాటిల్ ప్రశ్నించారు.

మద్రాసు రేవులోని పరిస్థితి నేడు మామూలుగానే ఉన్నదనీ, త్వరలో బొంబాయి రేవులోకూడ అట్టి పరిస్థితే ఏర్పడగలదనే ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

మద్రాసు లో

మద్రాసులో నేడు ఎట్టి దుర్ఘటనలూ జరగలేదు. సమ్మెలోనున్న కార్మికులు పికెటింగ్ జరపలేదు.

నిన్న పోలీసు కాల్పులతో అంతమైన పరిస్థితి దృష్ట్యా సంయుక్త సమ్మె కమిటీ పికెటింగ్‌కు స్వస్తి చెప్పింది.

విశాఖ పట్నంలో

విశాఖ పట్నంలో మరో వెయ్యిమంది నేడు సమ్మెలో చేరారు, అనగా నేడు 1500 మంది సమ్మెలో పాల్గొన్నారు. మొత్తం రేవు కార్మికుల సంఖ్య 2000, అయినా పనికివచ్చిన ఐ. ఎన్. టి. యు. సి. వలుకుబడికి లోబడిన పనివారితో మామూలు పని జరిగిపోయింది.

సమ్మె పరిస్థితి

కలకత్తాలో

కలకత్తా, జూన్ 17: పనికి వచ్చిన కార్మికులలో రేవు అధికారులు 9 నౌకలనుండి సరకులు దించగలిగినారు, అయితే యితరత్రా రేవులో పని స్తంభించి పోయింది. సాయుధదళాలవారు ఎప్పుడైనా పనిలో ప్రవేశించ వచ్చునని అధికారికంగా పేర్కొనబడింది నేడు సమ్మె పరిస్థితి ప్రశాంతంగానే ఉంది.

బొంబాయిలో

బొంబాయి, జూన్ 17: బొంబాయిలో రెండు నౌకలనుండి సరకులు దించారు, సరకులు ఎక్కించారు. ఆహార పదార్థాల విషయమై దించడానికి కార్మికుల కొరతలేదని అధికార వర్గాలు పేర్కొన్నవి.

30,000 మంది సమ్మెదారులు నేటి సాయింత్రం ప్రదర్శనలు చేశారు. ఆ తరువాత బహిరంగసభ జరిగింది.

మధ్య ప్రదేశ్‌లో ఆహార పరిస్థితి

ప్రస్తుతంఉన్న 404కాక ఇంకో142 చౌకధాన్యపు డిపోల తెరవ నిర్ణయం

[illegible] తైయన్ [illegible]

[illegible] (4-6-1958) [illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] మణుగురు. ప్రత్యేకత్వమున అమ్మబడగలదు. [illegible] ధుమ మార్కెట్ రేటు రు. [illegible] గుగుచున్నది.

రాష్ట్ర అవసరాలకు సరిపోయి నంతగా ధాన్యం ప్రభుత్వం వద్దగలదని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జూన్ ఆఖరువరకు మార్కెటులో ధాన్యాన్ని సేకరించి ప్రస్తుతం ఇందోర్ ఉజ్జయిన్ గ్వాలియర్ భోపాల్ రాయ్‌పూర్ గోదామ్ములలోగల 9 వేల టన్నుల ధాన్యాన్ని 15వేల టన్నులకు పెంచుటకు నిర్ణయించినది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద 14 వేలటన్నులజొన్నలు విల్వబడ్డాయి. ఈ నిల్వలతో ప్రభుత్వం ఆహార క్లిష్టతను తట్టుకొనగలదని యీ ప్రభుత్వ ప్రతినిధి తనవిశ్వాసాన్ని వ్యక్తంచేశారు ఇంకా ప్రభుత్వం రు. 800 ఖరీదుచేసే ధాన్యంగాని లేక రెండు నెలలజీతానికి సరిపోను ధాన్యంగాని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అడ్వాన్సుగా ఇవ్వ ఆలోచిస్తున్నది.

ఇప్పటికే యీ రాష్ట్రంలో 404 చౌకధాన్యపు దుకాణాలు ఉన్నాయి. ఇంకా 142 చౌకధాన్యపు దుకాణాలు తెరువబడగలవు.

ఉత్కళ పి.సి.సి. అధ్యక్షుని రాజీనామా

కటక్, జూన్ 17

అనారోగ్య కారణంగా ఉత్కళ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ అక్షయ మిశ్రా రాజీనామా యిచ్చారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ పాల్గొన్న సమావేశంలో ఆయన ఈ అంశాన్ని వెల్లడించారు. అయితే "ఆరాజీనామాను ఎవరైనా ఆమోదిస్తారో లేదో తనకు తెలియదని ఆతరువాత ధేబర్ అన్నారు.

నర్సాపురంలో రిక్షావారి సమ్మె

నర్సాపురం, జూన్ 17

జూన్ 15 నుండి రిక్షాలో ఒకే ప్రయాణీకుడిని తీసుకొని వెళ్ళడానికే అనుమతిఉన్నా యజమానులు ప్రస్తుత రోజువారి ఛార్జిరు.1-14-0ను తగ్గించ నందుకు నిరసనగా పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలోని సుమారు 150 మంది రిక్షావారు నిన్న సమ్మెచేశారు.

నిజామాబాద్‌లో అగ్ని ప్రమాదం

ఒక మూడేండ్ల శిశువు మృతి

నిజామాబాద్, జూన్ 17

గుర్‌జాలి ప్రాంతంలో 14 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో మూడేండ్ల శిశువు మరణించడం, 25 యిండ్లు కాలిపోవడం జరిగింది.

నిజామాబాద్‌లో త్వరలో అగ్ని నిర్వాపకదళ కేంద్రం ఏర్పాటు చేయబడుతుందని మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ ఎ. కిషన్‌దాస్ అన్నారు.

రోడ్డు ప్రక్కన శవం

నిజామాబాద్ పౌరుడైన శంకర్ లాల్ అనే 36 సంవత్సరాల పురుషుని మృతదేహం నిన్న మోసీ రా రోడ్డు ప్రక్కన కనిపించినది; పోలీసులు శవాన్ని పరీక్ష నిమిత్తం పంపించారు.

ఉత్తర, మధ్యప్రదేశ్‌లకు సమష్టి పోలీసు రిజర్వు

కేంద్ర ప్రాంతీయమండలి సమావేశంలో ప్రతిపాదన పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 17

కేంద్ర ప్రాంతీయ మండలికి ఒకే పోలీస్ రిజర్వును యేర్పరచే ప్రతిపాదన నైనిటాల్‌లో ఈమండలి 22,23 తేదీలలో సమావేశమైనప్పుడు చర్చకు రాగలదు. కేంద్ర ప్రాంతీయమండలి సమావేశానికి హోం మంత్రి పండిట్ పంత్ అధ్యక్షత వహిస్తారు. యీ కౌన్సిలులో ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లు సభ్యత్వ రాష్ట్రాలు. సరిహద్దు రోడ్లు, చాంబల్ యమునా నదులపై బ్రిడ్జిల నిర్మాణం మున్నగు అంశాలు ఈసమావేశంలో చర్చకు వస్తాయి. ఉభయరాష్ట్రాల పరస్పర ప్రయోజనాల కొరకై సాంకేతిక వ్యక్తుల సెలక్షన్ సమష్టిగా జరిపే విషయము గూడా ఆలోచనకు వస్తుంది. ఈ సమావేశంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కె.ఎన్. కట్‌జూ ఉభయ రాష్ట్రాల ప్రధానకార్యదర్శులు, డెవలప్‌మెంటు కమీషనర్‌లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొంటారు. ప్లానింగ్ కమిషన్ మరియు కేంద్ర హోం మంత్రాంగ ప్రతినిధులు గూడా ఈసమావేశానికి హాజరు కాగలరు.

విమానప్రమాదంలో 20 మంది మృతి

రియోడిజనరియో, జూన్ 17

కురైటాబావద్ద బ్రాజిల్ విమానం కూలిపడగా 20 మంది చనిపోయారు. ఇందు 17 గురు ప్రయాణీకులు, 5గురు వైమానికులు కలరు. ఈ ప్రమాదం నుండి బయటపడినవారు ఇద్దరే.

తొర్రిగడ్డ పంపింగ్ పథకం

ప్రభుత్వంచే రు. 36 లక్షల మంజూరు

హైదరాబాద్, జూన్ 17

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని మధ్యతరగతి ఇరిగేషన్ కార్యక్రమం క్రింద తూర్పు గోదావరి జిల్లాలోని తొర్రిగడ్డ పంపింగ్ పథకానికిఅయ్యే ఖర్చునిమిత్తం ప్రభుత్వం 36 లక్షల 88 వేలరూపాయిలనుమంజూరిచేసింది.

హైదరాబాదులో సంస్కృత విశ్వ విద్యాలయ స్థాపన

సంస్కృత విద్యా సమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదన ఆమోదం

హైదరాబాద్, జూన్ 17

దక్షిణ భారతానికై హైదరాబాదులో ఒక సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచాలన్న ప్రతిపాదన సంస్కృత విద్యా సమితి సర్వ సభ్య సమావేశంలో ఆమోదింపబడినది.

సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన స్కీమును సిద్ధంచేయుటకు స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేయ రాజా త్రియంబక్‌లాల్ కోరబడినారు

ఈవిశ్వవిద్యాలయ స్థాపనకుప్రభుత్వ అనుమతిని పొంద నిర్ణయింపబడినది.

విదేశాల సహాయం

లభిస్తే మన కష్టాలు తీరగలవని ముర్రార్జీ

బొంబాయి, జూన్ 17

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ కామర్స్ పట్టభద్రుల సమావేశంలో ప్రసంగిస్తూ మనం అవసరమైన విదేశీ సహాయాన్ని పొందగలిగితే మన యిబ్బందులన్నీ తీరిపోగలవన్నారు. "అది లభ్యం కాకుంటే మనం అంతరించిపోము. మన కాళ్ళపై మనం నిలబడి బతకగలం" అనికూడ ఆయనన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న అతి ముఖ్య సమస్య దారిద్ర్యమని ఆయనన్నారు. ఉత్పత్తిని అధికం చేయడం, సంపద సమపంపిణీ, నిరుద్యోగులకు పనికల్పించడం ద్వారా దారిద్ర్యాన్ని నిర్మూలించాలని ఆయన సూచించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను వాస్తవ దృక్పథంతోనే తయారు చేశారనీ, అయినా పరిస్థితులన్నిటి ప్రభుత్వం దాన్ని పునః రూపొందించుకోవాలనీ ఆయనన్నారు.

బంగీతేయాకు విడితేయాకు

తేడాను వివరిస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1

1959వ సంవత్సరపు సెంట్రిలు ఎక్సైజు మరియు ఉప్పు వ్యవహారాల (సవరణ) శాసనం మేరకు తేయాకుపై పౌనుకు మూడణాల చొప్పున విధించబడే సుంకం రెండు రకాల క్రింద విభజించబడినదనీ, బంగీ తేయాకు, విడి తేయాకు అనే రెండు విభాగాలు చేయబడినవనీ, బంగీ తేయాకు గాబానాన్యమైనది కాబట్టి విడి తేయాకుపై కంటే బంగీ తేయాకుపై సుంకం ఎక్కువ రేటు నిర్ణయించబడినదనీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఇరువది జిల్లాల్లో పంచాయత్ సమితుల ఏర్పాటు

క్రమంగా సమితుల నిర్మాణం అన్ని బ్లాకులలో చేపట్టబడగలదని ప్లానింగ్ మంత్రి

హైదరాబాదు, జూన్ 17

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఇరువది జిల్లాలలో జిల్లా కొటి చొప్పున ఇరువది డెవలప్‌మెంట్ బ్లాకులలో జులై 1వ తేదీన పంచాయత్ సమితుల ఏర్పాటుతో ప్రజాస్వామిక వికేంద్రీకరణ తేబడగలదు. బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసుల అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకొంటున్నది.

జులై 1వ తేదీన ఈ ఇరువది జిల్లాకులలో అధికారం సమితికి అప్పగించబడుతుంది అనే ఆ ప్రాంతపు అభివృద్ధి కార్యక్రమాల అమలుకుబాధ్యత వహించగలవు. మెహతా రిపోర్టును అమలుపరచు రాష్ట్రములలో ఆంధ్ర ప్రదేశ్ మొదటిది. సమితులుఅస్తిత్వంలోకి రావడంతో ప్రస్తుత పు బ్లాక్ ప్లానింగ్ మరియు డెవలప్‌మెంటు కమిటీలు రద్దుకాగలవు.

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి వి. బి. రాజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పంచాయత్ సమితుల ఏర్పాటుతో ప్రభుత్వ వ్యవస్థ మరియు ప్రజాస్వామిక సంస్థల మధ్యగల వ్యత్యాసం మటుమాయం కాగలదన్నారు.

బ్లాక్ పరిషత్ సమితులలో ఆ బ్లాకు ప్రాంతపు గ్రామపంచాయతీ అధ్యక్షులంతా ఉంటారు. పట్టణ కమిటీల అధ్యక్షులకుగూడా ప్రాతినిధ్యం ఇవ్వబడుతుంది. వీరుకాక ఐదుగురు సభ్యులు కోఆప్ట్ చేసుకోబడుతారు. కోఆప్ట్ చేసుకొనబడేవారిలో ఒక స్త్రీ షెడ్యూల్డుకులాలు షెడ్యూల్డు తెగల ప్రతినిధి ఆ బ్లాక్ ప్రాంతంలోని ఒక కోఆపరేటివ్ సంస్థ డైరెక్టరు ఇద్దరు సాంఘిక కార్యకర్తలు ఒక ఆర్థికవేత్త తదితరులు ఉంటారు.

ఇరువది బ్లాకులలో సమితులు ఏర్పాటు చేయబడి వీని నిర్వహణలో గల అనుభవాన్ని పురస్కరించుకొని ప్రజాస్వామిక వికేంద్రీకరణ మిగతా బ్లాకులకు గూడా విస్తరింపబడుతుంది. ఇప్పుడు రాష్ట్రంలో 208 ఎన్.ఇ.ఎస్. బ్లాకులున్నాయి. రెండవ ప్రణాళికాంతంవరకు పూర్తి రాష్ట్రం 447 బ్లాకుల క్రిందికి తేబడగలదు. బ్లాక్ సమితుల ఏర్పాటు తర్వాత జిల్లా బోర్డులంటూ ఉండవని జిల్లా కౌన్సిల్‌ల ఏర్పాటుకు ఉద్దేశింపబడుచున్నదని అన్నారు. బ్లాక్ సమితులకు మంత్రులు రాష్ట్రశాసనసభ స్పీకర్ డిప్యూటీ స్పీకర్ ప్రారంభోత్సవం చేస్తారు.

పంచాయత్ సమితుల ఏర్పాటుకు ఈ దిగువబ్లాకులు సెలక్టుచేయబడినవి:-

ఆంధ్ర:-

గారా (శ్రీకాకుళం) కోటపూరట్ల (విశాఖ పట్టణం) కొత్తపేట (తూర్పు గోదావరి) మలకాపల్లి (పశ్చిమగోదావరి) నూజివీడు (కృష్ణా) వాడెండ్ల (గుంటూరు) ఇందుకూర్‌పేట (నెల్లూరు)కాలికిరి(చిత్తూరు)పోరుమామిళ్ల) కపడకోడెగెనపల్లి (అనంతపురం) కొడుమూరు [కర్నూలు].

తెలంగాణా:-

మేడ్‌చల్ [హైదరాబాద్] భోనగిరి [నల్లగొండ] మహబూబాబాద్ [వరంగల్] కల్లూరు [ఖమ్మం]పటన్‌చెర్వు [మెదక్] షాద్‌నగర్ [మహబూబ్ నగర్] జాంస్వాడ [నిజామాబాద్] లక్సెట్టిపేట [ఆదిలాబాద్] గంగాధర [కరీంనగర్]

జూన్ 20వ తేదీన రాష్ట్రపతి రాక

ఆంధ్రప్రదేశ్‌లో మూడు వారాలపాటు మకాం

హైదరాబాద్, జూన్ 17

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ముందు అనుకొన్న కార్యక్రమానికి ఒక రోజు ముందుగా అనగా జూన్ 20వ తేదీన హైదరాబాద్ వస్తారు రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్‌లో మూడు వారాలు గడుపుతారు.

హైదరాబాదు గుమాస్తాల సంఘం

హైదరాబాద్, జూన్ 17

హైదరాబాద్ గుమాస్తాల సంఘ ప్రధాన కార్యదర్శి పి. వాసుదేవ్ గారు ఒకవిజ్ఞప్తిద్వారా రాష్ట్ర ప్రభుత్వముతో యిలా కోరుచున్నారు.

హైదరాబాద్ షాప్స్‌అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఇన్స్పెక్టర్ల అశ్రద్ధ వలన వర్తక గుమాస్తా సోదరులకు అనేక ఇబ్బందులు కలుగుచున్నవి. గుమాస్తాలయొక్క తగాదాలు కార్యాయమునకు తెలియ ప్రాసిన విమ్మట కూడ వారు తనిఖీ చేయడంలేదు. దీని ఫలితముగా నేడు 12-6-1958 రోజున శ్రీ ఆర్. ఆర్. జీవన్‌లాల్ బట్టల వర్తకులు పత్తర్ గట్టియజమానివారు. శ్రీ రామ్‌దయాల్ గుమాస్తాను బలవంతంగా రెబ్బలు కొట్టి పని నుండి తేసుచేసినారు.

గుమాస్తా రామ్‌దయాల్ గారికి రెండుమాసముల జీతము రావలసియున్నది. ఈ యొక్క గుమాస్తా తనకు రావలసిన జీతము అడుగగా యజమానివారు అనలేని మాటలు గుమాస్తానుపట్టి రెబ్బలు కొట్టి తోసివేసినారు.

ఇతనితో యజమాని చట్టము నిబంధనముల రీత్యా నియమించి 8 గంటలకుమైగ పనిచేయించుకొనేది. మరియు వారంనెలవు రోజులలో పని చేయించుకొనేది. సంవత్సర సెలవులలో నుండి యజమానివారితో అనుమతి పొందిన సెలవులుతీసుకొన్నఎడల ఆ యొక్క ఇవ్వబడిన సెలవు రోజులకు జీతంలో కోతలు చేసుకొనిఇస్తున్నారు.

యిలా చేయడం అన్యాయకరమని గుమాస్తా తెలుపుతే గుమాస్తాపైన పగ పెట్టుకొని పై విధంగా గుమాస్తా యొక్క ప్రతిష్ఠను భంగముచేసినారు.

యిన్స్పెక్టర్లు రమకార్యాన్ని సక్రమంగా చూసుమంటే ఇలాంటి సమస్యలు ముందుకురావేవు. కావున ప్రభుత్వము సక్రమ చర్యలు తీసుకొని ఇన్స్పెక్టర్లు తమ కర్తవ్యాన్ని నెరవేరుటకు దారిచూపెట్టగలరని రాష్ట్ర ప్రభుత్వముతో కోరుచున్నాను.

గుమాస్తాల యొక్క హక్కుల రక్షణ మరియు వర్తక గుమాస్తాల చట్ట నిబంధనలు సక్రమంగా అమలులో రావాలంటే కార్మిక అధికారులు సక్రమంగా పనిచేయాలి.

ఎగువసభకు రాష్ట్ర అసెంబ్లీనుండి ఎన్నిక

31 స్థానాలకు 61 మందిపోటీ; 9 మందిచే అభ్యర్థి పత్రాల ఉపసంహరణ

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ నుండి ఎగువసభకు జరిగే ఎన్నికలలో 31 స్థానాలకూ 61 మంది పోటీ చేస్తున్నారు. అభ్యర్థి పత్రాల విరమణకు ఆఖరి రోజైన నేడు 9 మంది పోటీనుండి విరమించుకొన్నారు.

302 మంది సభ్యులుగల శాసనసభలో 269 మంది సభ్యులుగల కాంగ్రెసు 31 మందిని, 36 గురు సభ్యులుగల కమ్యూనిస్టు పార్టీ 4 గురిని, 17 గురు సభ్యులుగల సోషలిస్టుపార్టీ ఇద్దరిని, 19 గురు సభ్యులుగల నేషనలిస్టు పార్టీ ఇద్దరిని, 7 గురు సభ్యులుగల ప్రజా పార్టీ ఒకరిని, 9మంది సభ్యులుగల స్వతంత్రుల గ్రూపు ఒకరిని తమ అభ్యర్థులుగా పోటీకి నిలిపినవి, మిగిలిన 32 గురు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు.

పోటీనుండి విరమించుకొన్నవారు శ్రీమతి కొమ్మారెడ్డి, నీలకంఠేశ్వరమ్మ (పి.సి.సి. సభ్యురాలు) శ్రీయుతులు పెమ్మరాజు వెంకటరావు (పి.సి.సి. కార్యదర్శి), అబ్దుల్ రహమాన్, మహబూబ్ అలీఖాన్, పి. సిద్ధయ్య నాయుడు, టి. ఆర్. గుప్త, లొజ్జం నర్సింహులు, ఎం.సుబ్రహ్మణ్యరాజు వెంకటరాజేశ్వర ఘోష (మాజీ కాంగ్రెసు ఎం. ఎల్. ఏ.).

జూలై 1వ ఏర్పడనున్న ఎగువ సభలో 90 మంది సభ్యులుంటారు. అందు అసెంబ్లీనుండి 31, స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి 31గురు, పట్టభద్రుల నియోజక వర్గాలనుండి 8 మంది ఉపాధ్యాయుల నియోజక వర్గాలనుండి 8 మంది ఎన్నుకోబడుతారు. మిగిలిన 12 గురినీ గవర్నర్ నామినేట్ చేస్తారు.

అసెంబ్లీనుండి 23 వ తేదీన, మిగిలిన నియోజక వర్గాలనుండి 22 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఎ. సి. సి. కార్మిక శిబిరం

పెనుగొండ, జూన్ 18

ఈ సంవత్సరం జూన్ 25 వ తేదీ నుండి జూలై 4 వ తేదీ వరకు పెనుగొండ జూ. వి. సి. బ్లాకులో ఎ సి సి కార్మికనిధి సాంఘిక సేవా శిబిరం నిర్వహించ బడుతుంది. కొత్తచెరువు తెరంట్ల పల్లి మధ్యరోడ్డునిర్మాణంలో 9 మంది ఉపాధ్యాయులు, 411 మంది కేడెట్టు పాల్గొంటారు.

పోలీసు కాల్పులపై న్యాయ విచారణ

మద్రాసు ప్రభుత్వంచే శ్రీ సదాశివం నియామకం

మద్రాస్, జూన్ 17

మద్రాసు హార్బర్ ప్రధాన ద్వారాలవద్ద సమ్మె చేస్తున్న రేవు పనివారిపై నిన్న జరిగిన పోలీసుల కాల్పులపై న్యాయ విచారణ జరిపించడానికి మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేట్ శ్రీ ఆర్. సదాశివంను పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితులను పరిశీలించ వలసిందిగా ప్రభుత్వం నియమించినది.

53 గురి అరెస్టు

నిన్నటి రాళ్ళురువ్వడం మున్నగు సంఘటనల సందర్భంగా పోలీసులు యింతవరకూ 53 గురిని అరెస్టు చేశారు. అందు 16 గురు గాయాల చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో ఉన్నారు.

పూనాలో రాష్ట్రపతి

20 న హైదరాబాద్‌కు ప్రయాణం

పూనా, జూన్ 17

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ మూడు రోజుల పర్యటనకై నేడు రైలులో యిక్కడికి వచ్చారు. జూన్ 20 వ తేదీన రైలులో ఆయన హైదరాబాద్ వెళ్ళి అక్కడి రాష్ట్రపతి నిలయంలో మూడు వారాలపాటు బసచేస్తారు.

ఉప ఎన్నికలలో జనసంఘ విజయం

భోపాల్, జూన్ 17

పిథోర్ నియోజక వర్గంనుండి మధ్యభారత్ శాసన సభకు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి అమర్ చంద్ రోహిలాను 8962 ఓట్ల తేడాతో ఓడించి జనసంఘ అభ్యర్థి దివాన్ చంద్ మహాజన్ గెలుపొందారు.

అత్యవసరమైన
డ్రైక్లీనింగ,
డార్నింగ
మరియు డైయింగ్
పైషన్స్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

LET
Fashions
CARE
for your Clothes

1300 సంవత్సరాలనాటి అద్దం

సోవియట్ దేశంలో బయటపడ్డ వైనం

మాస్కో, జూన్ 17

మధ్యఆసియా పర్వతాలలోని ఒక సమాధిని లెనిన్‌గ్రాడ్ పురాతత్వశాస్త్రజ్ఞులు ప్రత్యేకంగా అందులో క్రీ. శ. 7 వ శతాబ్దానాటి అద్దం ఒకటి బయట పడింది. ఈ పర్వత ప్రదేశం సముద్ర మట్టానికి 6,175 అడుగుల ఎత్తునున్నది.

గుడ్డంగా ఉన్న యీ దర్పణం ఒక సిల్కుసంచీలో భద్రంగా దాచబడింది. దాని వెనుక ప్రక్కన నాలుగు పౌరాణిక అశ్వాల బొమ్మ, దాని చుట్టూ వైనీస్ అక్షరాలూ వున్నాయి. ఈ సమాధిలోనే బంగారు నగలూ, ఇంటిలో వాడుకునే గిన్నెలు, వైనాలిక్కులతో చేసిన వస్తువులు, బంగారు నగిషీ పని చేసిన జీను. ఒక గుర్రపు అస్థికలు కూడా దొరికాయి. ఇది ఒక ప్రముఖ టర్కిష్ వైనికుని సమాధి అని పురాతత్వ శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

నరవర్గశాస్త్రసంస్థ లెనిన్‌గ్రాడ్ శాఖ సభ్యుడైన రుడాల్ఫ్ ఇట్స్ యీ అద్దం మీదున్న అక్షరాలను పరిష్కరించగలిగాడు. ఇది టాంగ్ వంశానికి చెందిన ఒక వైనీస్ రాజకీయవేత్త తరఫున యిచ్చబడిన బహుమతిని వెల్లడైంది. అద్దాలకు ఇంద్రజాలపు మహిమ ఉంటుందని ప్రాచీన వైనీయులు నమ్మేవారు. ఇది ఇతరులభావాలను తెలుసుకోడానికి కాక, తన్ను తాను తెలుసుకోడానికే ఉద్దేశించబడిందని దానిపై వ్రాసి ఉంది. (టాస్).

లక్షదీవులలో ప్రాథమిక విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 17

లక్ష దీవులలోనూ, మినికాయ్ దీవులలోనూ రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రాథమిక విద్యా సౌకర్యాలను పెంపొందించ తలపెట్టబడింది.

22 వేల జనాభాగల లక్ష దీవులలో ఇప్పుడు తొమ్మిది ప్రాథమిక పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. అక్కడ లక్షరాస్యత ఏడు శాతం మాత్రమే ఉంది.

మినికాయ్ దీవులజనసంఖ్య 4526 అక్కడ ఒక్క ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉంది. అక్కడ కూడా అక్షరాస్యుల సంఖ్య మూడు శాతం.

ప్రకటన

తేదిగోలకొండ పత్రిక 4వ పేజీలో ప్రకటించిన లవణం సూర్యనారాయణ పః యాదగిరి ప్రకటనకు జవాబు.

నాతో స్తికినేనువున్నంత వరకు ఎవ్వరికి ఏవిధమైన హక్కు లేదని తెలుపుచున్నాను.

ఇట్లు.

లవణంయాదగిరి

పః చెన్నకిష్టయ్య

సాః తాః రామన్నపేట.

జిల్లా నల్లగొండ.

తామర ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 సంవత్సరాల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స. తయారు చేసినది.

జోన్ కెమికల్ కంపెనీ

బొంబాయి-4

విళంబి సం॥ ఆషాఢ శు॥ పాడ్యమి ప. 1-13 ఆర్ద్రి రా. 9-44 ఉ. వ 5-57 వెలు; 7-34 వరకు. (శాలివాహన శకము 23-3-1880) 1958 జూన్ 18 బుధవారము.

కారుణ్యావతారం

"బుద్ధుని ముఖ్య సందేశం కరుణ. దీని ఆధారంగానే యజ్ఞాలలో బలిని ఆయన నిరోధించెను. అట్లే మనం ధూమపానమును పరిష్కరించడానికి ఉద్యమించినాము. ఈ సమస్య వివరాలను నాకంటె నావిమర్శకులు అధికంగా ఎరుగుదురు. కాని కారుణ్యభావముతో సమస్యను పరిష్కరించవలెనని మన సంకల్పం. స్థూల దృష్టికి బుద్ధుడు హింసకు విరోధి. సూక్ష్మ దృష్టికి బుద్ధ భగవానుడు కారుణ్యావతారం."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూన్ 18

బుధ వారము

ఆకాశవాణి

ఆకాశవాణి (ఆలిండియా రేడియో) వ్యవస్థను మరియు కార్యక్రమాలనుగూర్చి ప్రసంగిస్తున్న మద్రాసులో శ్రీ సంతానమ్‌గారు, ఒక మంచి ఉపన్యాసము గావించినారు. సాధారణముగా ప్రజలలో వ్యాపించియున్న భావాలను వీరు తమ ప్రసంగములో చక్కగా వెల్లడి చేసి యున్నారు. మన రేడియో వ్యవస్థ, ఇంగ్లండులోని రేడియో వ్యవస్థవలె నిర్వహింపబడుచున్నది. అనగా ఇది ఇంచుమించుగా ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఒక శాఖగా నిర్వహింపబడుచున్నది. కొన్ని ఇతర దేశాలలో ముఖ్యముగా అమెరికాయందు రేడియోవ్యవస్థ ఒక పబ్లిక్ కార్పొరేషన్‌గా నిర్వహింపబడుచున్నది. ఈ కార్పొరేషన్ పద్ధతివలన రేడియో శాఖకు మంచి ఆదాయము అదేశాలలో లభించుచున్నది.

మన దేశములోకూడ రేడియోను పబ్లిక్ కార్పొరేషన్ పద్ధతిలో నిర్వహించుట బాగుండగలదని శ్రీ సంతానంగారు సూచించియున్నారు. ఈ సమస్య జాగ్రత్తగా ఆలోచించవలసియున్నది. పబ్లిక్ కార్పొరేషన్‌గా చేసినందువలన కలుగగల పరిణామాలను గూర్చి శ్రద్ధగా పరిశీలించుట అవసరము. పబ్లిక్ కార్పొరేషన్‌గా వ్యవస్థను మార్చినంతమాత్రాన సర్వ సమస్యలు పరిష్కారము కాగలవని తలంచుట కొంత సాహసమే కాగలదు. మన దేశములో ఇతర పబ్లిక్ కార్పొరేషన్ వ్యవస్థల నిర్వహణనుగూడ యీ సందర్భములో గమనించవలసియుండును. ఏ పరిస్థితిలోను నిర్వహణయందలి సామర్థ్యమునకు ప్రమాదము కలుగుట వాంఛనీయము కాజాలదు. కావున యీ సమస్యను గూర్చిన సర్వ విషయాలు భారత ప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించి, ఉచిత నిర్ణయము చేయగలదని భావించుచున్నాను.

వ్యవస్థలో మార్పువిషయము యెట్లున్నప్పటికిని రేడియో కార్యక్రమాలు ఇప్పటికన్న యెక్కువ ఆకర్షణీయముగా నుండవలసిన ఆవశ్యకత చాలయోకలదని గట్టిగా చెప్పవచ్చును. రేడియో కార్యక్రమాలనుగూర్చి పార్లమెంటులోను, పత్రికలలోను జరిగిన విమర్శలను గమనించినచో యీ కార్యక్రమాలలోని లోపాలు వెల్లడి కాగలవు. రేడియో కార్యక్రమాల నిర్వహణను గూర్చి సమగ్రపరిశీలన మరియు విచారణ జరిగి, ప్రస్తుత పరిస్థితిని అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసికొనబడుట మిక్కిలి అవసరము.

సినీ కార్యక్రమాలపట్ల ప్రజలుచూపుచున్న ఆకర్షణ మన దేశములోని రేడియో కార్యక్రమాలపట్ల చూపుటలేదు. ఇందుకు ప్రజలమీద కోపగించి ఇతర దేశాల రేడియో కార్యక్రమాల స్థాయిని విమర్శించి, ఆత్మసంతోషము పొందుటవలన ప్రయోజనము లేదు. మన దేశములోని రేడియోస్టేషన్ల కార్యక్రమాలను యెక్కువ జనరంజకముగా చేయుటనుగూర్చి గట్టి చర్యలను తీసికొనవలసియున్నదని బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రిగారు గమనించుట మిక్కిలి అవసరము. ఈ మధ్య కొందరు రచయితలకు, కళాకారులకు రేడియోస్టేషన్‌లలో ఉద్యోగాలు కల్పించినారు. ఈ విషయమై యెవరికిని ఆక్షేపణలేదు. రచయితలకు, కళాకారులకుజీవనోపాధిని రేడియో స్టేషన్లు కల్పించుట సమంజసమే, కాని ఇందువలన అంతకు ముందు రేడియో కార్యక్రమాలకు ఆహ్వానించు వారి సంఖ్య ఇప్పుడు పలుచబడుట సరియైన పద్ధతి కాజాలదు. ప్రస్తుత రేడియో కార్యక్రమాలు తగినంత జనరంజకముగా లేకపోవుటకు గల కారణాలలో ఒకే గొంతును పలుమారు వినవలసి వచ్చుట గూడ ముఖ్యమైనది. పూర్వమువలెనే రచయితలకు, కళాకారులకు వివిధ కార్యక్రమాలను యిచ్చుట మిక్కిలి అవసరము. ఇందువలన వైవిధ్యముతోకూడినఆకర్షణ పెంపొందగలదు. రేడియో స్టేషన్‌లలో ప్రవేశపెట్టవలసిన సంస్కరణలు చాలకలవు. రేడియో సలహా సంఘాలలో సరియైనవారు సభ్యులుగానుండుటలేదు. కొన్ని సందర్భాలలో సాహిత్య, సాంస్కృతిక సమస్యలతో సంబంధములేని వారు, తగిన విజ్ఞానస్థాయి లేనివారు యీ సలహా సంఘాలలో నుండుట మాకు గోచరించినది. శ్రీ సంతానముగారు ఉద్ఘాటించినట్లు రేడియో కార్యక్రమాలలో వినోదముతోకూడిన విజ్ఞానము, ఆకర్షణతోకూడిన ఆనందము అభివృద్ధి చెందునట్లుగా యేర్పాటు చేయవలసియున్నది.

సౌరాష్ట్ర జిల్లా స్థానిక బోర్డులు

కాంగ్రెస్‌కే మెజారిటీ

రాజకోట్, జూన్ 17

గోహిల్‌వాడ్ జిల్లా స్థానిక బోర్డు 85 స్థానాలలో కాంగ్రెస్ 81 స్థానాలు గెల్చుకున్నది. పి ఎస్. పి. కి బలమైన స్థానమగు మావువా పరియాలో నాలుగు స్థానాలు కాంగ్రెస్‌కే వచ్చాయి.

సౌరాష్ట్రలో గల నాలుగు జిల్లా స్థానిక బోర్డులలో కాంగ్రెస్‌కే మెజారిటీ ఉన్నది. ఇవి మధ్య సౌరాష్ట్ర, జలావాడ్, సోరాష్, హాలార్.

ఆరు అగ్నిప్రమాదాల్లో రు. $5\frac{1}{2}$ లక్షల ఆస్తినష్టం

మంటల్లో చిక్కుకొని ముగ్గురి మరణం

హైద్రాబాద్, జూన్ 17

రాష్ట్రపు వివిధ ప్రదేశాలలో ఇటీవల ఆరు అగ్నిప్రమాదాలు కలిగి ముగ్గురు చనిపోయినారు. రు. 4,65 వేల ఆస్తి నష్టం కలిగినది.

గుంటూరుజిల్లా అండంగల కొత్తపాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో 39 ఇండ్లు కాలిపోయినవి. 16 పశువులు దగ్ధమైనవి. విప్పలోటయ్య అను అతను మంటలలో చిక్కి చనిపోయినాడు. ఇక్కడ జరిగిన ఆస్తినష్టం రు. 30 వేలు, అగ్ని నిర్వాపకదళం ప్రజల సహకారంతో మంటల ఆర్పకలిగినది.

వరంగల్ జిల్లా జముళ్ల పల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 280 ఇండ్లు పూర్తిగా కాలి వేలమట్ట మయినవి. ఆహార ధాన్యంగూడా దగ్ధమైనది. చాలా పశువులు మంటల్లో చిక్కుకొని చనిపోయినవి. ఇక్కడ రు. 4 లక్షల మేరకు నష్టం కలిగినటుల అంచనా వేయబడుచున్నది. రాగుల వీరమ్మ అను 40 సంవత్సరాల స్త్రీ ఒళ్ళు కాలి మహబూబాబాద్ ఆస్పత్రిలో చేర్చిన తర్వాత చనిపోయినది. ఈ గ్రామాన్ని వరంగల్ కలెక్టరు 14వ తేదీన దర్శించాడు.

కృష్ణాజిల్లాకైకలూరు తాలూకా పెదగొన్నూరులో అగ్ని ప్రమాదం జరిగి 87 పూరిండ్లు కాలినవి. రు. 80 వేల ఆస్తినష్టం కలిగినది. ఇదే తాలూకాకు చెందిన వేదల గ్రామంలో ఉప్పల సోమయ్య ఇంట్లో నిప్పురగిలి ఇది 34 ఇండ్లకు వ్యాపించినది. ఇందువల్ల కలిగిన నష్టం రు. 80 వేలు నిజామాబాద్ జిల్లా ఉర్బాబాదిలో జరిగిన ఘోరమైన అగ్ని ప్రమాదంలో ఇరువది అయిదు పూరిగుడిసెలు దగ్ధమైనాయి పూర్తిగా. ఒక కార్మికుడు వంటవండుకొంటుండగా నిప్పురగిలి ఈప్రమాదం సంభవిల్లినది. కనకమ్మ అను మూడు సంవత్సరాల బాలిక మంటలలో చిక్కుకొని మరణించినది. ఈ ప్రమాదంవల్ల కలిగిన ఆస్తినష్టం రు. 16 వేలు.

గుంటూరుజిల్లా పెదపాలెంలో 13 పూరిండ్లు రెండు పొట్టేళ్ళు కాలిపోయినవి.

గోళ్ళపాడు చెడ్డవ్యక్తుకు గండికొట్టుట

ఖమ్మం 17-6-58

ఖమ్మం తాలూకా గోళ్ళపాడు గ్రామకాపురస్తుడు బత్తుల వనమాలి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నాడు.— ది 6-5-58 తేదీరాత్రి 10 గంటలకు గోళ్ళపాడు మైసమ్మ గుడివద్దగల ఆనకట్టను కొందరు తెప్పవాండ్రు (కీర్తిరాములు వగైరాలు) తెరువులో నీరు యెక్కువగా వుండటం మూలాన చేపలు పట్టుకోవడానికి వీలుగాలేదని గవర్నమెంటువారి అనుమతిని పొందినామని కట్టను 6 గజాల పొడవున ఒక అడుగు లోతున గడ్డపారలతో పొడిచి కట్టను తెగగొట్టి నీరు. అందువలన నీరు పూర్తిగా వృథాఅయిపోయినది. ఈ సంవత్సరం ఖమ్మం కాల్వక్రింద వున్న తరిభూములు పండే అవకాశము లేదు. ప్రభుత్వంవారు పైవిషయమును గమనించి తగినచర్య తీసుకొనవలసిందిగా యిందుమూలముగా కోరడమైనది.

కాందిశీకులకు ఉద్యోగాలు

మార్చి, ఏప్రిల్ నెలల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 17

1958 ఏప్రిల్ నెలలలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయాలలో పేర్లు నమోదు చేసుకున్న 4,207 మంది నిర్వాసులలో 528 గురికి ఉద్యోగాలు దొరికాయి. మార్చి నెలలో 891 మంది నిర్వాసులు తమ పేర్లను పై కార్యాలయాలలో నమోదు చేసుకోగా, 565 గురికి ఉపాధి చూపబడింది.

1958 ఏప్రిల్ నెలలో ఉద్యోగాలు పొందిన వారిలో 292 గురు నిర్వాసులు తూర్పుపాకిస్తాన్ నుంచి, 281 మంది నిర్వాసులు పశ్చిమ పాకిస్తాను నుంచి వచ్చిన వారు.

బోధనులో అంబర్ చరఖా శిక్షణ కేంద్రం

బోధన్, జూన్ 17

విధవరాండ్రు వీరస్త్రీల ప్రయోజనార్థమై ఒక అంబర్ చరఖా శిక్షణ కేంద్రంకు బోధన్‌లో ఈనెలజిల్లాకలక్టర్ ప్రకాశరావుగారిచేప్రారంభోత్సవం చేయబడినది.

ఈశిక్షణాన్ని స్థానిక మహిళా మండలి నిర్వహిస్తున్న 'ది. బి. డి. ఓ. మరియు స్టాఫ్ శిక్షణ ఇస్తున్నారు.

ఏలూరు పట్టణ కాంగ్రెస్

ఏలూరు, జూన్ 17

ఏలూరు పట్టణకాంగ్రెస్ అధ్యక్షులకు, ఆసంఘ సర్వ సభ్యులు ఇచ్చిన అధికారము ననుసరించి యీరిగువ కార్యనిర్వాహక వర్గమును ఏలూరు పట్టణ కాంగ్రెసు సంఘమునకు నియమించడమైనది.

ఉపాధ్యక్షులు:- శ్రీ ఈదర వెంకట్రామయ్య బి.కామ్, ప్రధాన కార్యదర్శి:- శ్రీకొప్పుల సత్యనారాయణ, సహాయకార్యదర్శి: —శ్రీనరహరిశెట్టి సూర్యనారాయణ మున్సిపల్ కౌన్సిలరు, కోశాధిపతి:- శ్రీ జిల్లారావు అప్పలస్వామి. సభ్యులు:-శ్రీయుతులు దుగ్గిరాల రాజశేఖరరావు, కమ్ముల సుబ్బయ్య, జనాబ్ అబ్దుల్ సమ్మద్, కోటేపుట్టయ్య, శ్రీమతియలమంచిలి రమయంతమ్మ, మరి శ్రీరాములు, మడక అప్పలస్వామి.

భారతదేశంలో క్రోమైటు ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 17

1958 మార్చిలో అంతమైన పాదంలో ఇండియాలో 18,451 టన్నుల క్రోమైటుఉత్పత్తి అయిందనీ, అంతకు క్రితం పాదంలో 21,784 టన్నుల క్రోమైటు ఉత్పత్తి అయిందనీ భారతీయ గనుల సమాచార శాఖాలయం ప్రకటించింది.

నిరుడు మొదటి పాదంలోకన్నా యీ ఏడు మొదటి పాదంలో ఉత్పత్తి 305 టన్నులు పెరిగింది క్రోమైట్‌ను ఎక్కువగా ఉత్పత్తిచేస్తున్న రాష్ట్రం ఒరిస్సా, ఆ రాష్ట్రంలో 15,704 టన్నుల క్రోమైట్ ఉత్పత్తిఅయింది. మైసూరులో 1,894 టన్నులు బీహారులో 858 టన్నులు క్రోమైటు ఉత్పత్తి అయింది.

హైద్రాబాదులో సైకిల్ విడిభాగాల కొరత

హైదరాబాదు, జూన్ 17

ప్రపంచంలోకెల్లా ఎక్కువ జనాభా కల్గిన నగరంగా హైద్రాబాద్ ప్రసిద్ధి చెంది ఉన్నా సైకిళ్ళ విడిభాగాలకు ఈ నగరంలో కొరతఅధికంగా నేటికున్నది ఈ విషయమై అఖిలభారత సైకిళ్ల యజమానుల ఫెడరేషన్ ప్రభుత్వానికి నివేదించినదికూడా.

నగర మునిసిపాలిటీ సైకిల్ ప్రయాణికులకు సౌకర్యాల పెంచడంలో ఎక్కువశ్రద్ధ చూపకున్నా పన్నును మాత్రం బాగానే పెంచుతున్నదని సోషలిస్టు సమాజ వ్యవస్థలో కొద్ది ఆదాయంగల వర్గాలకు ప్రధాన వాహనము సైకిల్ అనీ దీనిని వాడువారికి తమ సౌకర్యాల మునిసిపాలిటీ చేయాలని కోరబడినది.

శివరాంపల్లి సేవా కేంద్రానికి ప్రముఖుల రాక

సాధుజీ, ఉపప్రకాశ్ గార్ల అభిభాషణ

హైద్రాబాద్, జూన్ 17

శ్రీ ప్రభాకర్‌జీ, సాధు సుబ్రహ్మణ్యం, డాక్టరు ఉపప్రకాశ్ గుప్త, చిట్టి సుందర్రావు, బాలసుందరం గార్లు యిచటికి 5 మైళ్ళ దూరంలోనున్న భూదానోద్యమానికి కారణభూతమైన శివరాంపల్లి గ్రామములోగల గ్రామ సేవాకేంద్రానికి వెళ్ళారు. ప్రార్థనానంతరం, అక్కడ ఆంధ్రశాఖ గాంధీ స్మారకనిధి యొక్క ప్రతినిధి ఎస్. రమానంద్‌గారిచే నిర్వహింపబడుచున్న గ్రామసేవకుల, సేవికల నుద్దేశించి సాధుసుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించారు. ప్రభాకర్‌జీ సాధుగారిని, ఉపప్రకాశ్‌గారిని, చిట్టి సుందర్రావుగారిని, బాలసుందరంగారిని పరిచయం చేశారు.

సాధుజీ తన ప్రసంగంలో సర్వోదయ కార్యక్రమం, బాపూజీ సిద్ధాంతాలు, భూదాన-గ్రామదానోద్యమం, వినోబాజీ నేటి నాయకత్వం, గ్రామసేవకుల, సేవికల కర్తవ్యం గురించి ఉపన్యసించారు.

ప్రార్థనసభలో డాక్టర్ ఉపప్రకాశ్ గుప్తగారు భాషావిషయకమైన రభస దేశంలో యీనాడు ఏ విధంగా తలెత్తినదీ, రాజాజీవంటి వారి అభిప్రాయాల గురించియు, బాపూజీ తనకు గల అనుభవాలను చెప్పారు. భాషా విషయమై జరుగుచున్న యీ రభస పోయి ఐకమత్యానికిదారిచూపగలిగేది అంతరరాష్ట్రీయ, అంతర్భాషా వివాహాలని చెబుతూ అందుకు తన యొక్క వివాహమే ఋజువు అని చెప్పారు. తాను ఆంధ్రవనితను వివాహమాడినట్లున్ను, జయప్రకాశ్ నారాయణ్‌గారిచే నామకరణం జరిపిన తన పుత్రుడు సత్యప్రకాశ్ భవిష్యత్తుకు దేశసమైక్యతకు చిహ్నమనియు చెప్పారు.

డాక్టరు ఉపప్రకాశ్, ఆయనపతి విద్యాదేవిగారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారు స్థాపించిన సోషలిస్టు (నివారణ) ఆశ్రమంలో పని చేస్తున్నారు.

[illegible] తరఫున తమకు యీ అవకాశం కల్గించి సేవకులకు ఉద్బోధ చేసినందులకు కృతజ్ఞత తెలిపారు.

భారతీయ పర్వతారోహకులకు బహుమతులు

ఖాట్మండు, జూన్ 17

నోయు పాసాన్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన ఇద్దరు భారతీయ పర్వతారోహకులకు ప్రధాని నెహ్రూ చెరి వెయ్యి రూపాయల బహూకరించారు.

నేపాల్‌లోని భారత రాయబారి భగవాన్ సహాయ్ ఈ విషయాన్ని నిన్న వెల్లడి చేశారు.

హంగెరీ మాజీ ప్రధాని తదితరుల ఉరితీత

సుప్రీంకోర్టు పీపుల్స్ ట్రిబ్యూనల్ తీర్పును అనుసరించి

మాస్కో, జూన్ 17

హంగెరీ సుప్రీంకోర్టుపీపుల్స్ ట్రిబ్యూనల్‌చే మాజీ ప్రధాని ఇమ్రినాగే పెక్కు ఇతరనాయకులకుఉరిశిక్షలు విధించబడిఅమలు పరచబడినవని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించినది.

మాజీ రక్షణమంత్రి పాల్ మాలెట్ ఈ ఉరితీయబడిన వారిలో కలడు. కమ్యూనిస్టుపార్టీదినపత్రికసబాడ్ నెప్ మాజీ రాజకీయ సంపాదకుడు మిక్లోస్ జిసెజ్ గూడా ఉరితీయబడినాడు. ఇతను తొలుత ప్యారిస్‌లో ఈ పత్రిక కరెస్పాండెంట్‌గా కలడు. హంగెరి తిరుగుబాటు సమయంలో ఈతను నాగెకు రాజకీయ సలహాదారుగా ఉండెను.

ప్రభుత్వ దినపత్రిక ఇజ్వెస్తియా మరియు పార్టీ దినపత్రిక ప్రావదా ఈ వార్తపై ఎట్టి వ్యాఖ్యను చేయలేదు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సాదిక్ అలీ, ఎం. పి. జూన్ 20వ తేదీన హైద్రాబాద్ వస్తున్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ గోవిందదాస్, ఎం. పి. జూన్ 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తులోరచయితల సమావేశంలో ప్రసంగిస్తారు.

డి. బి. ఆర్. మిల్సులో వస్త్రపు దొంగతనాలు

కవాడిగూడా పోలీసులచే ఒకరి అరెస్టు

హైద్రాబాద్, జూన్ 17

రు. 300 విలువగల వస్త్రాన్ని డి. బి. ఆర్. మిల్సునుండి అబ్దుల్ ఖాదర్ అను మిల్లు ఉద్యోగి అపహరించి తీసుకొని వెళ్లుచుండగా పోలీసులు పట్టుకొన్నారు.

ఈమిల్లు వస్త్రపు దొంగతనాలు తరచుగా జరుగుచుండటం పరిపాటే. ఈ మిల్లులోని ఉద్యోగులలో కొందరు దొంగ స్వభావం కలిగి వస్త్రాన్ని అపహరించి తీసుకొని వెళ్లుచున్నారని వీరిలో ఇంకా కొందరు దొరకవలసి ఉన్నదని కవాడిగూడా పోలీసు వర్గాలు తెలుపుచున్నాయి.

లారీ బోల్తాపడి ముప్పదిమంది మృతి

లాగోస్, జూన్ 17

ఇక్కడ పొంగి ప్రవహిస్తున్న నదిలోపడి ఒక ప్రయాణికుల లారీలో గల ముప్పదిమంది మరణించారు. ఇక్కడ అధికవర్షాలవల్ల రోడ్లన్నీ చెడిపోయినవి.

శిఖరాగ్ర చర్చలకై 13 అంశాలు

బ్రిటను, ఫ్రాన్సు, అమెరికాలకు రష్యా ప్రతిపాదన

మాస్కో, జూన్ 17

శిఖరాగ్ర చర్చలకై సోవియట్ రష్యా చేసిన 13 ప్రతిపాదనలు టాస్ వార్తాసంస్థచే విడుదలచేయబడినాయి

అణు మరియు హైడ్రోజన్ ఆయుధాల పాటవ పరీక్షల తక్షణమే ఆపివేయాలి. అన్ని రకముల అటమిక్ హైడ్రోజన్ రాకెట్ ఆయుధాల ఉపయోగాన్ని మానాలి. మధ్యయూరోపులో అణ్వస్త్ర మరియు రాకెట్ ఆయుధాలు లేని ప్రాంతాన్ని ఏర్పరచాలి. రాజ్యాలమధ్య దురాక్రమణ వ్యతిరేక ఒప్పందాన్ని రూపొందించాలి. సైనిక అవసరాలకై కాస్మిక్ స్పేస్‌ను ఉపయోగించడాన్ని నిషేధించాలి. విదేశాలలోగలయుద్ధస్థావరాలు ఎత్తివేయాలి. కాస్మిక్ స్పేస్ ఉపయోగాన్ని గూర్చి అంతర్జాతీయ సహకారాన్ని నెరపాలి. జర్మనీలోను ఇతర ఐరోపారాజ్యాలలోను విదేశసైన్యాల తగ్గించాలి జర్మన్ శాంతి ఒప్పందాన్ని రూపొందించాలి. ఒకరాజ్యంపై మరొకటి అకస్మాత్తుగా దాడికి దిగకుండా నిరోధించాలి. అంతర్జాతీయ వాణిజ్యం మరియు సంబంధాల విస్తరణకు తగు చర్యలు తీసుకొనాలి. యుద్ధ ప్రచారాన్ని ఆపాలి. వివిధ జాతుల మధ్య శతృత్వ విద్వేషభావాలతొలగించాలి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితిని తగ్గించాలి. ఈప్రతిపాదనల సోవియట్ రష్యాతనరాయబారులద్వారాయు సైన్డ్ స్టేట్సు బ్రిటన్ ఫ్రాన్సుప్రభుత్వాలకు మే 5 వ తేదీన అందచేసినది.

వడగాడ్పుల వలన మరణాలు

మానుకోట, జూన్ 17

మానుకోటలో గడచిన, అదివారం నుండి నేడు వేడిమి 118.2 వుంది. విపరీతమైన వడగాడ్పులవలన [illegible] ముఖ్యంగా [illegible] మధ్యాహ్నము నిర్మానుష్యంగా యింటున్నవి యీ గాడ్పులవలన 10-6-58వ ఇరువురు బాలురు మరియొక 50 సం. వృద్ధుడు, మరియొక శ్రీ వెంటనే మరణించారు. [illegible] వడగాడ్పులకు [illegible] బాహాంపుట్టి మరణించాడు. [illegible] తొడ్రాతులో [illegible] నట్లు తెలియుచున్నది ఇదే జాబితాలో గల బయ్యారం గ్రామస్థులాలసి యాకమ్మ అను 18 సంవత్సరముల స్త్రీ ఇనుపరాయి కూలికెళ్ళి ఎండకు ఆగలేక అక్కడనే మరణించినది. యింకా వారం రోజులు యీవిధంగా వడగాల్పులు యున్న యెడల వున్న కొలది జావుల నీరుకూడ యింకిపోయి యింకా నీరులేకపోవడము బాధపడవలసి వస్తుందని గ్రామస్థులు భయపడుచున్నారు.

ఉస్మానియా బి. ఇ. మూడవ సంవత్సర పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, జూన్ 17

గత మార్చి ఏప్రిల్ నెలల్లో జరిగిన బి. ఇ. మూడవ సంవత్సర పరీక్షా ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడుచున్నాయి.

ఎలక్ట్రికల్

ప్రథమ తరగతి మెరిట్ ప్రకారం: 532 526 528 530.

రెండవ తరగతి: 520 521 524 527 529 531 538 535 536 537 540 541 542 543 544.

ఒక్క సబ్జెక్టులో తప్ప మిగతావానిలో ప్యాసయినవారు: 522 539.

మెకానికల్

మొదటి తరగతి మెరిట్ ప్రకారం: 558 553 548 557 545.

రెండవ తరగతి: 546 549 550 551 554 555 559 560 562.

563 నెంబరు అభ్యర్థి మెకానిక్స్ థియరీ మెటలర్జీ, మెట్రాలజీ మెషిన్ టూల్స్‌లో ప్యాసయినాడు.

ఒక్క సబ్జెక్టులో తప్ప అన్నింటిలో ప్యాసయినవారు: 547 561 564.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

హైద్రాబాదు, జూన్ 17

హైద్రాబాద్ పాలిటెక్నిక్ పరీక్షకు పంపిన 112 మంది విద్యార్థులలో 79 శాతము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యా బోర్డు తొలి సంవత్సరపు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

ఈవిద్యార్థులలో 8 మంది ప్రథమ శ్రేణిలోనుకలిగినరెండవతరగతిలోను మిగతావారు మూడవ తరగతిలోను ఉత్తీర్ణులయినారు.

ఈపాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్.

తెనాలిలో జరిగిన అగ్ని ప్రమాదం

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రావిపాటి ఆంజనేయులుగారి ప్రకటన

తెనాలి, జూన్ 17

గుంటూరుజిల్లా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులుగారు తెనాలి, మారీసుపేటలో 18వ జరిగిన అగ్నిప్రమాదమును గురించి ఒకప్రకటన గావించుచూ ఈ క్రింది విధముగా తెలియజేయుచున్నారు.

ది. 18-6-58న ఉదయము 9-30 గంటలకు తెనాలి మారీసుపేటలో హోరాగ్నిప్రమాదము సంభవించినది. సుమారు 300 గృహములు దగ్ధమైనవి. ప్రమాదములో చిక్కుకొని ఇద్దరు స్త్రీలు దుర్మరణముపాలైరి. ప్రజలు భయభ్రాంతులై అనేకకష్టనష్టములకు లోనైరి. ఈ అగ్ని ప్రమాదము వలన ముత్తమునష్టము రు. 8 లక్షలు ఉండవచ్చునని అంచనా వేయబడుచున్నది. ఇందు రు. 4 లక్షల వరకు కొత్తగుంట సత్యనారాయణ టింబర్ డిపో వారికి నష్టము సంభవించినది. అగ్నిప్రమాదమునకు అహుతైనవారిలో [illegible] 90 మంది కడునిరుపేదలు- మూలిపడుకు చేసుకుంటూ జీవించేవారు. కట్టుగుడ్డలతో బయటపడి నిరాశ్రయులైరి. ఈ సమయమున ట్రాన్సపోర్ట్ రంగాలలో మహాం యున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బి.ఎ. బి.ఎల్. గారు, శ్రీ మంతెన వెంకట్రాజు ఎం. ఎల్. ఏ; గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ వున్నవ చెంచయ్య, శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు, జిల్లా కార్యదర్శి [illegible]

[illegible] జూన్ 20 వ తేదీ శుక్రవారం అగ్ని ప్రమాదాలు సంభవించి [illegible] తెలియజేసిరి. తెనాలి [illegible] మున్నగు అధికారులు కూడా కలరు. నిరాశ్రయులైన ప్రజలకు వెన్వెంటనే సహాయమందజేయవలసినదిగా మంత్రిగారు అధికారులకు ఆదేశించిరి. ప్రమాదమునకులోనై నిరాశ్రయులైన ప్రజల ఆస్తిపాస్తుల వివరములను సవివరముగా అధికారులకు అందజేయవలసినదిగా జిల్లాకాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ శిఖరం శంకరరావుగారలను కోరిరి.

లోగడ రెండు దినముల క్రితము తెనాలి, పినపాడులో కూడ అగ్ని ప్రమాదము సంభవించి అనేక కుటుంబములవారు నిరాశ్రయులైరి. ప్రమాదమునకు గురైనవారెల్లరూ నిరుపేదలే.

కాన వెన్వెంటనే ప్రభుత్వంవారు అగ్నిప్రమాదమునకు అహుతైన ప్రజలకు సహాయ మందచేయ ప్ర

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: ఆబిడ్ రోడ్: హైదరాబాద్-(ఆం. ప్ర.)

బ్రాంచీలు:

సికింద్రాబాద్, పత్తర్‌గట్టి, హైదరాబాద్ (ఆం. ప్ర.)
మహాత్మగాంధీరోడ్, సికింద్రాబాద్.
వనపర్తి (జిల్లా మహబూబ్‌నగర్).
కొల్లాపూర్ (జిల్లా మహబూబ్‌నగర్).

ఫిక్స్‌డ్ అండ్ కాల్ డిపాజిట్లు
ఆకర్షణీయమైన వడ్డీలతో అంగీకరించబడును.

సేఫ్ డిపాజిట్టులాకర్లు సరసమైన రేట్లకు గలవు.

అన్నిరకముల ఆదాయ వ్యవహారములలో
అన్ని విధముల బ్యాంకింగ్ సేవలకొరకు
సంప్రదించండి.

టెలిఫోన్. నెం. 4040 అండ్ 4041.

GANESH MEDICAL HALL
REMEMBER
For GENUINE & FRESH MEDICINES
Suppliers to the Govt. Departments
SULTAN BAZAR HYDERABAD A.P.
Phone: 5440
Grams "CHEMISTS"

గొప్ప సితార్ ప్రోగ్రామ్

పండిట్ రవిశంకర్‌గారు

ఉస్తాద్ అల్లారఖా (తబలా)

ఆల్ ఇండియా రేడియో ఆఫ్ హైదరాబాద్

[illegible] ప్రదర్శింపబడును.

[illegible]రము (1-6-1958) రోజున రాత్రి 8-30 గం॥

అలీయువతి మండలిహాల్

(బుక్కపురం, హైదరాబాద్)

[illegible]నుము: రు. 15/-; 10/-; 7/-; 5/-; 2/-

[illegible]రుందు రేట్ చాల ఎక్కువగాఉన్నవి.

మీ టికెట్లను నేడే కొనండి.

వివరములు:- ప్రభాత్‌టాకీస్-హైదరాబాద్.
ఫోన్. 4548.

BAHAR

పసిబిడ్డలను చదివించుటకు పాఠము

అ ఆ ఇ ఈ

పసిబిడ్డలు చాలా బలహీనులు మరియు పుష్టించిన వారగుటచే వారిని కాపాడుట మున ప్రభుత్వమునిది వారిలో బలమును చేకూర్చు కొనుశక్తి సామర్థ్యములు చాల ఉన్నప్పటికిగూడ వారికి శక్తి నిచ్చు ఆహారము అవుషధము పోషణము సక్రమంగా సమకూర్చినచో పెరుగు ఉష్ణము వంటి శరీరమునకు "నౌనిహాల్" అనుమందును వాడించినచో శరీరమునుగట్టి తనిదృఢముగా నుండి యువరఎజబ్బునకానియ్యక కాపాడును.

నౌనిహాల్

పసిబిడ్డల ఆరోగ్యమును కాపాడును

నౌనిహాల్ గ్రైప్ సిరప్

(నీల రంగు డబ్బాలో)

పిల్లల-క్రింది రోగాలతో ఉపయోగ పడును

మలబద్ధకం ● అపచనం ● పాలుపోయుడం ● విరోచనాలు ● వండ్లువచ్చుట ● యక్రతముతిన్లె ● పెరుగుట ● నిద్రలో భయపడుట ● నొరువచ్చుట ● పొల్లుకారుట ● దగ్గు ● క్రిమినాశన

నౌనిహాల్ బేబి టూనిక్

(ఎఱ్ఱ రంగు డబ్బాలో)

శరీరకదౌర్బల్యం ● బాలక్షయ ● యెముకలు సన్నబడుట నురియువంకరపోవుట లేకయెముకలమీద బాపువచ్చుట ● విగుస్లునాయుట ● రొగానివరగా నంతరదౌర్బల్యం ● గజ్జి ● జోళ్లువాపుల ● నొప్పి వచ్చుట ● పడిశము-దగ్గు ●

హంటర్ దవాఖాన (రజి) ఢిల్లి

బ్రాంచీలు:-

[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] డబీర్‌పుర. [4] వరంగల్. [5] విజయవాడ.

రేడియో

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

గురువారం, జూన్ 19

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 టి. జి. పద్మనాభన్, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఖయాల్ (భ), 12-50 మ-వా, 1-00 మహిళామండలి (మద్రాసు నుండి కేలే), 1-30 వాద్యగోష్ఠి 1-50 తె-వా, 2-00 వాద్యసంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 పుస్తక సమీక్ష, 7-45 రాగం, తానం, పల్లవి, మయూరం ఎస్. రాజం (తిరుచ్చి నుండి కేలే), 8-20 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము, 8-45 సుగమ్ సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 టి.జి. పద్మనాభన్, 10-00 మహామూద్ బేగ్: తుమ్రి, దాదా, 11-00 వాతావరణసూచన.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-భ), 7-00 తె-వా, 7-15 విష్ణు లొట్ల లక్ష్మీనరసమ్మ: వీణ (ఎ.భ) 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి (మద్రాస్ నుండి కేలే) 1-30 శాస్త్రీయ సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పుస్తక సమీక్ష (హైదరాబాదునుండి కేలే) 7-45 రాగం, తానం, పల్లవి [illegible] ఎస్. రాజం (తిరుచ్చి నుండి కేలే) 8-50 రేడియో న్యూస్ రీల్ 8-40 ఫీల్మ్ సంగీతము (కే), 8-15 విరామ సంగీతము (కే) 9-00 అం-వా, 9-15 సుగమ సంగీతము. మాధవపెద్ది రామస్వామి 9-30 సంగీత గోష్ఠి (ఎ-భ) 10-00 ఆకాశవాణి రికార్డులు (ఎ-భ) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పండరీపుర సర్వోదయ సమ్మేళనము

భారతదేశములో జరిగిన భూదాన-గ్రామదానోద్యమ ప్రగతి సమీక్ష

హైదరాబాదు, జూన్ 17

భూదాన గ్రామదానోద్యమ మూలపురుషులు ఆచార్య వినోబాభావే మే నెల 28 వ తేదీన ఉదయం పండరీపురములో ప్రవేశించారు. వెనువెంటనే వినోబాజీ ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనమునకు ప్రారంభోత్సవం జరిపారు.

మే 29 వ తేదీన పూజ్యవినోబాజీ "సాహిత్యం - దాని ఆవశ్యకత" నుగూర్చి ఉపన్యసించారు. ఉత్తమసాంప్రదాయంగల సాహిత్యసృష్టి నేడు భారత దేశానికి అత్యవసరంగనుక సాహిత్య కారులు దీనికై పూనుకోవాలని అన్నారు.

మే నెల 25 వ తేదీ లగాయతు 27 వరకు పండరీపురానికి 9 మైళ్ళ దూరములోగల ఖర్‌డీఅనే గ్రామములో గ్రామదానం, తదితర ముఖ్యవిషయాలపై సెమినార్ జరిగినది. యావద్భారత దేశం నలుమూలలనుండి ప్రతినిధులు వచ్చారు. ఆంధ్రనుండి శ్రీ ప్రభాకర్‌జీ, గోరా, లవణం, ఉమ్మెత్తల శేషవరావు మొదలయిన ప్రముఖ సర్వోదయ నాయకులు హాజరై సెమినార్ చర్చలలో పాల్గొన్నారు.

మే నెల 30 వ తేదీన ప్రారంభమైన సమ్మేళన కార్యక్రమం జూన్ 1 వ తేదీ సాయంకాలానికి పరిసమాప్తమైనది. శాన్‌పురే మహారాజ్ మఠమునకు సంబంధించిన మైదానములో నిర్మింపబడిన శాలలో యీ సమ్మేళనం జరుపబడెను. ప్రథమ దినం సమ్మేళనానికి దాదాపు 20 వేల ప్రజలు హాజరై వినోబాజీ ప్రసంగాన్ని విన్నారు. యావద్భారత దేశం నలుమూలలనుండి యీ సమ్మేళనానికి దాదాపు 15 వేల ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌నుండి దాదాపు 8 వందల మంది ప్రతినిధులు వచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ భాయ్, ఆర్థికమంత్రి మొరార్జీదేశాయి, బొంబాయి ముఖ్యమంత్రి ఢావన్, బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్, కాంగ్రెసు కార్యదర్శి శ్రీమన్నారాయణ్, అగర్వాల్, శ్రీ [illegible] దేవ్, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి నవకృష్ణ చౌధరి, రాష్ట్రపతి [illegible] వాలు మొదలయిన ప్రముఖులు సమ్మేళనాధ్యక్షులు [illegible] తో చర్చలు జరిపారు.

ఒరిస్సారాష్ట్ర భూదాననాయకులు స్వర్గీయ గోపబంధు చౌదరిగారి సతీమణి రమాదేవి చౌదరిగారు సమ్మేళనమునకు అధ్యక్షత వహించారు.

అఖిలభారతసర్వ సేవాసంఘ కార్యదర్శి శ్రీ వల్లభస్వామిగారు, బిహార్ రాష్ట్ర భూదాన నాయకులు వైద్యనాథ బాబు, అఖిల భారత హరిజన్ సేవక్ సంఘ కార్యదర్శి శ్రీ వియోగి హరి, బాపూజీ అంతరంగిక కార్యదర్శి మహాదేవ్ దేశాయ్ సుపుత్రులు నారాయణ్ దేశాయ్, కేరళ భూదాన కార్యకర్త రాజమ్మ, ఆంధ్ర నుండి ప్రభాకర్‌జీ, దాదా ధర్మాధికారి మొదలయినవారు ప్రసంగించారు. పిదప వినోబాజీ తన ప్రార్థన ప్రవచనము చేశారు.

సమ్మేళనానికి యావద్భారత దేశం నుండి వచ్చిన ప్రతినిధులు వేర్వేరుగుంపులుగా సమావేశమై ముఖ్యమయిన విషయాలను గురించి చర్చలు జరిపి తమ నివేదికలను సర్వసేవా సంఘానికి సమర్పించారు.

సమ్మేళనమునకు ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ క్రింది విధముగా తన సందేశాన్ని పంపారు.

"ప్రస్తుతం దేశంలోగల ఉద్రిక్త వాతావరణం, ద్వితీయపంచవర్ష ప్రణాళికానిర్వహణలోగల ఉత్సాహోద్రేకాలు, మనవ్యవసాయ క్షేత్రమును అభివృద్ధిపరచుట లఘు పరిశ్రమలను, భారీపరిశ్రమలను నెలకొల్పుట సామాజిక, రాజకీయార్థిక కార్య రంగములలోగల భిన్నాభిప్రాయాలు, భాషకు సంబంధించి, రాష్ట్రాల పొలిమేరలకు సంబంధించిన వాగ్వివాదాలు, విధ్వంసక శక్తులు తలెత్తడం, ఐకమత్యావశ్యకతనుగూర్చిన మానసికాందోళన-ఇట్టి విషమ వాతావరణంలో పూజ్య వినోబాజీ మనకు అత్యంత శక్తివంతమైన ఒకమార్గ దర్శకుడు. భారత దేశపు భూతకాలపు ఔన్నత్యాన్ని పుణికి పుచ్చుకొని, భవిష్యత్తుకుముందుచూపు చూచే మహాపురుషుడు వినోబాజీ. వీరి అభిప్రాయాలను, సిద్ధాంతమును విమర్శించే తాహతు మనవంటి అల్పజ్ఞానులకులేదు; గాంధీతత్వాన్ని వీరు పూర్తిగా జీర్ణించుకొని, ప్రచారంచేస్తున్నారు.

సర్వోదయసిద్ధాంతం గురించిఅనేక అభిప్రాయాలున్నాయి. అటువంటి పవిత్రతత్త్వాన్ని ఉచ్చరించడానికి గూడా మనముఅయోగ్యులం.

వినోబాజీ యావద్భారత దేశానికి చెందినవారు, ఉత్తమోత్తమమైనఉపకీర్తిగల వారు వినోబాజీ మానవకుటుంబంలో జన్మించడం మహాశ్రేష్ఠదేశానికి, యావత్ప్రపంచానికి గర్వకారణం.

పండరీపురంలో జరిగే సర్వోదయ సమ్మేళనానికి నా శుభాకాంక్షలు-పంపుచున్నాను."- అని సందేశం పంపారు శ్రీనెహ్రూ.

రాష్ట్రపతి రాజేంద్ర బాబు కూడా సమ్మేళనానికి సందేశం పంపారు. వారు మే 31 వ తేదీన జూన్ 1 వ తేదీన వినోబాజీతో కలుసుకొని చర్చలుజరిపి సమ్మేళనానికి హాజరయ్యారు. 1 వ తేదీ సాయంత్రం ప్రతినిధులనుద్దేశించి ప్రసంగించారు.

కాంగ్రెసుఅధ్యక్షులు ఢేబర్ భాయి బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ గార్లుకూడా వినోబాజీతో చర్చలు జరిపారు.

జూన్ 1 వ తేదీ ఉదయం వినోబాజీ ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనమును తిలకించారు. ప్రదర్శనశాలలో గల విభిన్న విషయాలను చూచిన పిదప, కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించారు.

బాపూజీ కార్యదర్శి శ్రీ ప్యారేలాల్, దాదా ధర్మాధికారి, శ్రీమతి ఆశాదేవి, శంకరాపుదేవ్, మొదలైన వారు సమ్మేళనంలో ప్రసంగించారు.

మే 31 వ తేదీరాత్రి 9 గంటలకు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో హైదరాబాదునుండి వచ్చిన కవి వసంతరావ్ 14 భాషలలో ఒక గేయం వినిపించారు. సభికులమన్ననలపొందారు.

ఆంధ్రనుండివచ్చిన ప్రతినిధులను శ్రీ ప్రభాకర్‌జీ ప్రతిదినం సమ్మేళన కార్యక్రమం ముగిసిన పిదప ఒకచోట కలుసుకుని, సమ్మేళనంలో జరిగిన కార్యక్రమాన్ని సూక్ష్మంగా వివరించి తెలియజేశారు. ప్రతిదినం రాత్రి 8-30 గంటలనుండి యూసమావేశాలు శ్రీ ప్రభాకర్‌జీ జరిపారు. భవిష్యత్కార్యక్రమం గురించిచర్చలుగూడా జరిగాయి.

జూన్ 1 వ తేదీ సాయంకాలం శ్రీ ప్రభాకర్‌జీ ఆంధ్రనుండి [illegible] గ్రామదానములను సమ్మేళనములో సమర్పించారు.

కడపజిల్లాలో 23 గ్రామాలు, కర్నూలుజిల్లా 25 గ్రామాలు, పశ్చిమ గోదావరిజిల్లా 6 గ్రామాలు, మహబూబ్ నగర్ జిల్లా 1 గ్రామం, వెలసి 125 గ్రామాలు.

యావద్భారతదేశం నుండి 1958 వ సంవత్సరమునకు 78,2216 చిలపలు సూత్రాంజలి లభించినట్లు శ్రీ వల్లభ స్వామిగారు సమ్మేళనానికి తెలియజేశారు. దీనిలో ఆంధ్రనుండి 17,164 చిలపలు సమర్పింపబడినవి.

యావద్భారతదేశంనుండి 4,821 గ్రామదానాలు లభించినవి. ఆంధ్రనుండి 461 గ్రామదానాలు లభించినవి. దాదాపు యిందులో సగభాగం కడప జిల్లానుండి లభించినవి.

ఇంతవరకు ఆంధ్రలో 20 జిల్లాల నుండి 16,599 దాతలు 2,41,950 ఎకరముల భూదానం చేశారు. 18,142 కుటుంబాలకు 66,999 ఎకరాలభూమిని పంచడమైనది.

జూన్ 2 వ తేదీన జరిగిన ఆంధ్ర కార్యకర్తల సమావేశములో పలువురు కార్యకర్తలు తమ తమ అనుభవాలను తెలియజేశారు. డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు గ్రామదానములుగా లభించిన గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన మొక్కలను ప్రతియింటా పెంచడం, ఆయుర్వేద వైద్యంలో శిక్షణ పొందిన వారిని యీ గ్రామాలలో వినియోగించడం అత్యవసరం అని తన ప్రసంగంలో చెప్పారు. వ్యాధి నిర్మూలన కన్న వ్యాధి నిరోధం అవసరం అని చెప్పారు.

ఈ దశమ సర్వోదయ సమ్మేళనమునకు ఆంధ్రనుండి, ఆంధ్రప్రదేశ్ భూదాన నివేదక్ శ్రీ ప్రభాకర్‌జీ ఉమ్మెత్తల శేషవరావు, రామకృష్ణధూత్, లోచన్ దాస్ మదన్, కోదండరామరెడ్డి, ఎస్. రామానంద్, ధోకర్సిలాల్, బిర్డీచంద్ చౌదరి, మగన్‌చంద్ వేది, అచ్యుత్ దేశ్‌పాండే, వాసుదేవ నాయక్, సి.వి. చారి, లవణం, గోరాజీ, వి. వీరబ్రహ్మం, ఆర్.కె. రామలింగారెడ్డి, దోరణాల వెంకటరత్నం, చిట్టిసుందర్రావు, పి.జి.సుబ్రహ్మణ్యం, బి.కె. రామారావు, డాక్టర్ వెంపటి సూర్యనారాయణ, పెద్దాడ రామచంద్రరావు, మునుస్వామి, ఆంజనేయులు, బి. వెంకటరెడ్డి, ఎ రామచంద్రారెడ్డి, పందిరి గురువు, ఎన్. బాలకృష్ణారెడ్డి, చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు, రామానంద యోగి, వై.బి.జి. తిలక్, జి. రామదాసు, ఆచంట లక్ష్మీపతి మొదలైన వారు హాజరయ్యారు. సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్యాపేట తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

పరస్పర సహకారాన్ని కోరుతూ తాలూకా అధ్యక్షుని విజ్ఞప్తి

(స్వ. వి.)

గోరంట, జూన్ 17

వ్యక్తులు, విభిన్నమనస్తత్వాల విస్మరించి పరస్పరం ఐక్యంగా తాలూకా కాంగ్రెసు కార్యక్రమాలలో తమతో సహకరించాలంటూ, సూర్యాపేట తాలూకాకు చెందిన బీబీ గూడెం గ్రామంలో జరిగిన తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. వి. సీతారాంరావుగారు కోరారు.

ఈ సందర్భంలో తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం గత 8 వ తేదీన జరిగినప్పుడు గావించిన తీర్మానాలు, బడ్జెటువివరాలు, శ్రీ రౌతు రాజేశ్వరరావు (మాజీ అధ్యక్షులు) ప్రతిపాదించగా, ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

కొత్తఅధ్యక్షునిఎన్నికతర్వాత సర్వసభ్యసమావేశం తొలిసారిగాజరిగిన ఈ స్థితిలో కార్యకర్తలు తాలూకా కాంగ్రెసు కార్యక్రమ విస్తరణల గూర్చి మండల తాలూకా సమన్వయ విధుల ద్వారా గావించు బాధ్యతల నిర్వహణ గూర్చి ఆర్థికవిధుల్లో ప్రజాహితకార్యక్రమాల ఆయా సమస్యల ఉద్యమ రూపంగా తీసుకొని ప్రజాసన్నిహితత్వాన్ని చూరగొని, ఆర్థిక స్థితుల పూరించుకోవాలని, ప్రతి మండలం విధిగా, తమ ప్రాంతాలలో జిల్లాతాలూకా కార్యక్రమ ఆదేశాల పాటించాలని, మొదలగు సమస్యలపై చర్చలు జరిగినవి. చర్చల్లో శ్రీయుతులు రాజేశ్వరరావు డాక్టర్ శర్మ; బి మట్టారెడ్డి, డాక్టరు స్వామి, టి. వి. కృష్ణమాచార్య ఏ. రాంనర్సయ్య. ఆనాద్యనాచారి, వెంకటరెడ్డి, రామస్వామి ప్రభృతులు పాల్గొన్నారు.

అనధికారయుతంగా, భూగరిష్ఠపరిమితి రు-3600ల మేరకేఉండాలని, గోరంటమండలం గావించిన తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తూ శ్రీ ఏ. రామనర్సయ్యగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని వాయిదావేశారు. ఈ తీర్మానంగూర్చి చర్చలు దీర్ఘంగా నడిచి, కొందరు అనుకూలంగా, కొందరుప్రతికూలంగా అభిప్రాయాలు వ్యక్తీకరించి [illegible] తల్లా [illegible] చర్చలు శ్రీ వెంకట్రాం రావుగారి సూచనానుసారం తీర్మానాన్ని "డిఫర్" చేయడం జరిగినది.

తాలూకా కాంగ్రెసు తీర్మానాల్లో మొదళ్ళవన్ను నిలిపివేయబడింది. వెంటనే రైతులకు యివ్వాలని, గ్రామసర్వే, స్మాల్ సేవింగ్స్ వివరాల కార్యక్రమం మండలాలు సేకరించాలని కోరబడింది.

అధ్యక్షులు శ్రీ టి. వి. సీతారాంరావుగారి కృతజ్ఞతలతో సభముగించబడింది. సమావేశాల ప్రారంభంలో శ్రీయుతులు జి. యస్. రెడ్డి రౌతు రాజేశ్వర్రావు పొట్లూరి సుందరం కాంగ్రెసువిధులు బాధ్యతల గూర్చి మాట్లాడారు.

ఉత్తర సెలబస్‌లో ఇండోనీషియా ప్రభుత్వ సైన్యాలు

తిరుగుబాటుదారుల రాజధానికి సమీపంగా దిగుట

జకార్తా, జూన్ 17

ఉత్తర సెలబస్‌లో తిరుగుబాటుదారుల రాజధాని బోర్తాన్‌కు సమీపంగాగల మెనాడోలో ఇండోనీషియా ప్రభుత్వ సైన్యాలు దిగడం ప్రారంభించాయి.

బ్రిగేడియర్ జనరల్ సుబ్రొటో ఈ అంశాన్ని వెల్లడిస్తూ త్వరలోనే ప్రభుత్వం పెద్దపెట్టున తమ సైన్యాలదింపగలరని ప్రభుత్వ సైన్యాలకు తిరుగుబాటుదారుల తుదముట్టించడములో ప్రజలు తోడ్పాలని కోరారు.

1958 సం॥ జూన్ 19 వతేదీ (గురువారము)

బ్రహ్మాండమైన విడుదల.

పద్మిని పిక్చర్స్ వారి.

* బడిపంతులు *

(స్కూల్ మాస్టరు)

ఒకే పర్యాయం

ప్రభాత్ & అలంకార్

హైదరాబాదు ఫోన్. 4513. సికింద్రాబాదు ఫోన్. 6230.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30; 6-0; 9-30 గం॥.

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

BAHAR

6 వ సంయుక్త వారము.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

వీరప్రతాప్

[తెలుగు]

తారాగణం: శివాజీగణేశన్- పద్మిని- కన్నాంబ- నంబియార్- తంగవేలు- రాగిణి- హెలన్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు.

దీపక్ మహల్ & ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు రాజరాజేశ్వరి - వరంగల్.

Trupix నవయుగ రిలీజ్.

4 వ సంయుక్త వారము

శోక్ పిక్చర్ వారి "రాగిణి"

తారాగణం: అశోక్‌కుమార్, కిశోర్, పద్మిని, నాదిర్ హుసేన్, సుందర్.

దర్శకత్వం & రచయిత. రాఖన్.
సంగీతం: ఓ. పి. నయ్యర్.

జమ్‌ఖుద్ మహల్ మినర్వా

హైదరాబాద్. సికింద్రాబాద్.

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

జంటనగరములలో అశేష ప్రజానీకముచే
అద్భుతముగా పొగడబడుచున్న అత్యుత్తమ చిత్రము.

పంచోలీ పిక్చర్స్

* ఫరిష్తా *



తారాగణం: సొహరాబ్ మోడి- అశోక్‌కుమార్- మీనాకుమారి- ముబారక్- మురాద్- అనితాగుహ (గెస్టారిస్ట్)

దర్శకత్వం: రవీంద్రదేవ్. సంగీతం: ఓ. పి. నయ్యర్.

దిల్‌షాద్ లిబర్టీ

హైదరాబాద్. హైదరాబాద్.

నేడు 2 ఆటలు 6-15; 9-30 గం॥

మెసర్స్ స్వస్తిక్ ట్రేడర్స్ ద్వారా విడుదల,
82, మొదటి మెయిన్ రోడ్, గాంధీనగరు బెంగుళూరు-9.

నేటి రాత్రి — నేటి రాత్రి

వినోదము, ఉల్లాసమునకు ఉత్తమ పౌరాణిక చిత్రము.

నేడే చూడండి

శ్రీరాజరాజేశ్వరి థియేటరు వారి

మహత్తర పౌరాణిక చిత్రం

శ్రీకృష్ణమాయ

(నారద సంసారం)

నాగేశ్వరరావు. రఘురామయ్య. ఏ.వి.సుబ్బారావు. జమున. మాలతి. సూర్యకళ. సూర్యకాంతం నటించినది

కమల్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మరియు రామా టాకీస్ - వరంగల్,

(Trupix.) భ్రమియా రిలీజ్.

8 వ మహత్తర సంయుక్త వారం.

కాశినాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

సాగర్ & అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

మరియు లక్ష్మి- వరంగల్.

Trupix మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి

మోడరన్ థియేటర్స్

అలీబాబా 40 దొంగలు

(తెలుగు)

తారాగణం: భానుమతి- ఎమ్. జి. రామచంద్రన్- తంగవేలు-

చిత్రా - సికింద్రాబాద్.

Cima పూర్ణా విడుదల

నేటి రాత్రి — నేటి రాత్రి

న్యూ లైట్ ఫిల్మ్స్

* చాల్ బాజ్ *

తా॥ రైరాజ్, కె. ఎన్. సింగ్, నిషి, షమ్మి, డేవిడ్, భగవాన్.

అశోక్ - హైద్రాబాద్.

రేపటినుండి: మనోహర్ - సికింద్రాబాద్.

(Trupix) విజయ విడుదల.

20-6-58 శుక్రవారమునుండి ప్రారంభము ASHOK KUMAR

శ్రీ శక్తి పిక్చర్స్ వారి

హౌరా బ్రిడ్జి

నటవర్గము:- అశోక్‌కుమార్ - మధుబాల- కె. ఎన్. సింగ్-

ప్యారడైజ్, సికింద్రాబాద్.

5వ వారము రాయల్ హైదరాబాద్.

Trupix జగత్ పిక్చర్స్ రిలీజ్.

ప్రజల కోరికపై మరియొక సారి వస్తున్నది.

20-6-58 శుక్రవారము 2-30 గం॥ గొప్ప విడుదల.

లక్ష్మీ ప్రొడక్షను వారి "ఇలవేలుపు"

తారాగణం:- నాగేశ్వరరావు, అంజలీదేవి, జమున, సూర్యకాంతం, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్:- యోగానంద్.

సాగర్ టాకీస్

హైదరాబాద్.

జూన్ 20 నుండి గొప్ప విడుదల.

భారతీయులకు ఉత్తమ వినోదరస చిత్రము

అమియా చక్రవర్తి వారి

* కఠోపుత్లి *

నటవర్గము:- వైజయంతిమాల, బాలరాజ్ సహాని, కమలాలక్ష్మణ్, జవహర్ కౌల్, షీలా కాశ్మీరి, మరియు ఆగ.

దర్శకత్వం: అమియాచక్రవర్తి అండ్ నితిన్ బోస్.

ప్యాలెస్ & రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30. 6-30 మరియు 9-30 గం॥

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

ప్యాలెస్‌లో సోమవారము నుండి గురువారము వరకు సా॥ 3-30 కు మ్యాటిని.

(Trupix) రూపమ్ పిక్చర్స్ రిలీజ్.

భారతదేశంలో సోషలిస్టుశక్తుల సమైక్యతావశ్యకత

ఆదిలాబాద్ జిల్లా సోషలిస్టు కార్యకర్తల సమావేశములో శ్రీ పి.వి జి. రాజుగారి ప్రసంగము

మెన్నూరు, జూన్ 17

ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశము శ్రీ కె. రాజమల్లు, ఎం ఎల్. ఎ గారి అధ్యక్షతలో ఇటీవలజరిగినది. సమావేశమును మాజీ పార్లమెంటు మెంబరు శ్రీ మాధవరెడ్డిగారు ప్రారంభించిరి. జిల్లా కార్యదర్శి శ్రీ బాల్‌కిషన్‌రావు వి. ఎ. ఎల్. ఎల్ బి. గారు కార్యదర్శి నివేదిక సమర్పించిరి. దాదాపు 100 మంది కార్యకర్తలు జిల్లా మొత్తంనుండి వచ్చిరి. ప్రత్యేకాహ్వానంపై పాల్గొన్న శ్రీ పి. వి. జి. రాజుగారు ప్రసంగిస్తూ నేటి దేశపరిస్థితులు దృష్టిలోనికి తీసుకొని సోషలిస్టులంతా ఐక్యం కావడం ఎంతైనా అవసరమని నుడివిరి. సోషలిస్టుల చీలికల వల్ల కలుగు నష్టాలను కూడా వివరించిరి. మీ ఆదిలాబాద్ జిల్లాకురావడం ఇది ప్రథమమని యిక్కడికిరావటము నాకెంతో సంతోషంగా ఉందని నుడివిరి. ఈజిల్లా వెనుకబడినదనివిన్నాను. కాని రామరాజు దీనికికూడ ప్రాముఖ్యము వస్తుందని యిది యిండస్ట్రియల్ ఏరియా కాబట్టి తొందరలో అన్ని జిల్లాలకంటె మించి పోతుందని నుడివిరి. కార్యకర్తలు సోషలిస్టు పార్టీ బలపడుటకు ఆహర్నిశలు పాటు పడాలని చెప్పిరి. తర్వాత శ్రీ యస్. మహాదేవ్ సింగ్ శ్రీ సుధాకర్ రావు గార్లుప్రసంగించిరి. తర్వాత యీదిగువ తీర్మానములు చేయబడినవి. జాతీయ విస్తరణ కేంద్రాలు సరిగ్గా పనిచేయడం లేదు కాబట్టి వాటితో ప్రయోజనమైనకార్యములు సాధించుటకై కార్యకర్తలు ఎక్కువ కృషిచేయాలని బంజరు భూములు తక్షణమే రైతులకు పట్టాలు చేయాలని, రాబోయేభూసంస్కరణలబిల్లుకు పార్టీ తీవ్రప్రతిఘటన తెలుపాలని, జిల్లా పరిస్థితులను బట్టి గైరాన్ భూమి (ఎ) ఎకరాలు నిర్ణయించాలని, చెరువుల పికములలో రైతులు దున్నుకొనుటకు అనుమతివ్వాలని తీర్మానించిరి.

తర్వాత రాత్రి 9 గంటలకు యస్. రామన్నగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. ఇందులో కూడా శ్రీ పి. వి. జి. రాజుగారు సోషలిస్టు పార్టి ప్రత్యేకత గురించి, ప్రస్తుత ప్రభుత్వ విధానాలగురించి వివరంగా ఒకగంట సేపు ఉపన్యసించిరి. వి. యస్. మహాదేవ్ సింగ్ గారు ప్రసంగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం రైతుల, కార్మికుల సమస్యలను తీర్చలేక పోతున్నదని ఉదా॥ - హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో 29అక్టోబరు1955కంటె మొదలు 25 రోజులు జరిగిన ఎలక్ట్రిసిటి కార్మికుల సమ్మెను శ్రీ సంజీవరెడ్డి, వి. వి. రాజు, పి. వి. నరసింగరావు గార్లు హామీ యిచ్చి విరమింపజేసి సంవత్సరన్నరయినా యింతవరకు అట్టిహామీలు అమలులో పెట్టకపోగా వాటిని బుట్టదాఖలు చేసినదని చెప్పిరి. తర్వాత బూర్గుల ప్రభుత్వం భూసంస్కరణలో కనిష్ఠ ఆదాయం 36 వందలవరకు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం దాన్ని 5400 వరకు పెంచినట్లు తెలుస్తున్నదని ఇది భూస్వాములకు అనుకూలమైన సంస్కరణలని వివరించిరి. శ్రీ మాధవ రెడ్డి గారు ప్రసంగిస్తూ కొన్ని సంవత్సరాల నుండి పోరంబోకులలో సేద్యం చేసుకొంటున్న వ్యవసాయదార్లకు అట్టి భూమిని పట్టాలుచేయకపోవడం శోచనీయమని నుడివిరి.

—

మద్యనిషేధ చట్టమును సక్రమముగాఅమలు జరిపించుట

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్‌తో సాధు సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ జీల చర్చలు

హైద్రాబాద్, జూన్ 17

ఇటీవల సాధు సుబ్రహ్మణ్యము, శ్రీ ప్రభాకర్‌జీ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ భీమ్‌సేన్ సచార్ గార్ని కలుసుకొని దాదాపు 30 నిముషాలు మద్యనిషేధము కట్టుదిట్టముగాఅమలుపెట్టు విషయము గురించియు, యితర సర్వోదయ కార్యక్రమము గురించియు చర్చించారు. శ్రీ సాధుగారు కృష్ణా జిల్లాలో తాను గుడివాడ, కైకలూరు తాలూకాలలో 72 గ్రామాలలో గాంధి దండు అనే రామదండుతో జరిపిన మద్యనిషేధ పదయాత్రయొక్క అనుభవాలను వివరించి చెప్పారు. తన ప్రచార ఫలితముగా 72 గ్రామాలలో మద్యనిషేధం ఏవిధంగా అమలు జరుగుచున్నదీ తెలియజేశారు.

నీరాపేరిట, తాటిబెల్లం సహకార సంఘాల పేరిట, పుల్లకల్లు ఏవిధంగా [illegible] తీసి అమ్మబడుచున్నదీ, లైసెన్సులను ఏవిధంగా [illegible] గం చేయుచున్నదీ, దొంగ లెక్కలు చూపి నీరా, తాటిబెల్లం పేరుతో ఏ విధంగా విచ్చలవిడిగా కల్లు అమ్మకం జరుగుచున్నదీ గవర్నర్ గార్కి తెలియజేశారు. అవసరమైతే తాను తన ప్రాణంకూడాయీసమస్యాపరిష్కార సాధనలో అర్పించనున్నానని సాధుజీ గవర్నర్ గార్కి చెప్పారు.

ప్రభుత్వం లైసెన్సులను నీ తాటిబెల్లములకై ప్రతివ్యక్తికీ యివ్వకూడదని సాధుజీ అన్నారు. బాధ్యత గల వ్యక్తులద్వారా గాని, పంచాయతీ సభ్యుల ద్వారా గాని లైసెన్సులు యివ్వాలని చెప్పారు.

ప్రభుత్వం యీ సమస్యను పరిష్కరించే తలంపు ఉన్నచో, హరిజనోద్యమం, భూదానోద్యమములవలె, మద్యనిషేధోద్యమాన్ని సమాజసేవకు అంకితులైన సర్వోదయ సేవకుల సహాయ సహకారములతో కట్టుదిట్టముగా అమలుజరుప వచ్చుననియు, అందుకై ముందుగా ఈ మద్యనిషేధకార్యక్రమమును పోలీసు డిపార్టుమెంటు నుండి తప్పించవలెననియు, సమాజసేవకులైన సర్వోదయ కార్యకర్తల సహకారమును వినియోగించుటకై వారికి ప్రచారంలో ఉపయోగించడానికి ఒక వ్యాను యిప్పించవలెననియుచెప్పారు.

ఈవిషయమై తాను రెండు తాలూకాలలో జరిపిన ప్రచార యాత్రా ఫలితాలను తన సూచనలను పొందు పరచిన నివేదికను శ్రీ సాధుజీ గవర్నర్ గార్కి అందజేశారు.

గవర్నర్ సచార్‌గారు యీ విషయంలో అత్యంత శ్రద్ధ చూపి, తన సుముఖతను వెల్లడించారు. మున్ముందు యీప్రాతిపదికపైన ఒక గ్రామములో పని జరిపి, ఆ అనుభవాలపైన యితర గ్రామాలలో ప్రచారం ప్రారంభించాలని తన అభిప్రాయం యిచ్చారు.

—

బర్సరీలకు గ్రంథాలకు గ్రాంట్లు

అలహాబాద్, జూన్ 17

బీదవారు యోగ్యతగల యూనివర్సిటీ విద్యార్థులకు బర్సరీ మరియు గ్రంథాల రూపంలో సహాయ పడుటకు 44వేలరూపాయలు అలహాబాద్ విశ్వవిద్యాలయానికి అందినవి.

ఇంకా రాష్ట్రప్రభుత్వం ఈ నిమిత్తమే లక్నోవిశ్వవిద్యాలయానికి రు. 44 వేలు ఆగ్రా విశ్వవిద్యాలయానికి రు.77 వేలుగోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయానికి రు. 15వేలు గ్రాంటు ఇచ్చినది.

ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు

తొలి సంవత్సరం పరీక్షలో ఉత్తీర్ణులయినవారు

హైద్రాబాదు, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎజుకేషన్ అండ్ ట్రైనింగ్ 1958 ఏప్రిల్ మే నెలలలో నిర్వహించిన ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో తొలిసంవత్సరం పరీక్షలో ఉత్తీర్ణులయిన తెలంగాణా ప్రాంత అభ్యర్థుల క్రమ సంఖ్య ఇక్కడ ఇవ్వబడుచున్నది:-

మొదటి తరగతి మెరిట్ ప్రకారం:- 495 492 580 554 (465 మరియు 513) 508 566 581 482 583 564 560 128 (25 మరియు 394) 611.

రెండవ తరగతి:-2 4 9 10 11 13 17 22 26 27 28 29 32 33 34 36 40 42 43 46 51 54 58 59 60 61 63 66 67 68 70 74 75 78 79 80 82 83 85 86 90 94 96 100 101 102 106 110 111 113 114 115 119 121 122 123 126 131 136 141 144 146 148 149 150 152 153 155 156 157 160 163 168 169 171 173 175 176 179 180 182 185 186 187 192 194 196 198 200 204 206 213 218 221 225 232 242 259 261 266 270 272 273 277 284 286 287 291 292 295 298 301 302 304 305 306 307 324 326 338 340 362 376 382 388 390 391 392 395 396 411 412 417 419 423 424 433 435 437 442 443 445 449 450 451 452 453 457 459 461 462 463 466 467 471 472 473 474 475 477 478 480 481 486 489 494 497 498 500 501 502 503 504 506 507 509 512 515 519 523 529 530 532 533 534 535 536 537 548 549 550 552 553 559 562 563 565 567 568 570 571 572 573 574 575 576 577 578 579 584 585 586 587 589 592 596 598 599 602 603 605 606 610 613 614 616 617 618 619 623 625 మరియు 626.

మూడవ తరగతి:- 1 14 16 18 23 30 37 39 45 47 49 53 57 65 71 73 84 91 95 104 108 116 117 118 124 130 138 195 203 210 211 212 237 241 247 248 250 252 253 254 255 258 260 262 264 265 267 268 269 271 276 278 285 296 300 328 347 360 367 369 383 384 397 415 418 422 426 427 430 436 438 476 588 601 621 మరియు 624.

ఒకటి రెండు సబ్జెక్టులలో ఈ దిగువ వారు ఫేలయినను డిప్లొమా ఫైనల్ పరీక్షకు కూర్చునేలోగా తొలి సంవత్సరం పరీక్షకు పూర్తి చేసుకొనే పద్ధతిపై రెండవ సంవత్సరం క్లాసులోకి ఈ దిగువ క్రమ సంఖ్యగల అభ్యర్థులకు తాత్కాలికంగా ప్రమోషన్ ఇవ్వబడినది:-

ఒక సబ్జెక్టులో ఫేలయినవారు:- 133 139 143 165 205 318 359 505 527 528 538.

6 7 31 41 48 69 81 97 98 112 125 147 177 178 181 183 184 188 222 226 235 315 333 346 366 389 402 405 434 439 441 456 485 516 520 521 547 555 556 569.

3 12 35 76 77 88 99 103 105 159 164 174 201 229 236 243 246 251 282 293 294 299 308 309 311 323 330 337 344 348 354 363 398 399 410 414 444 446 455 468 479 483 484 496 524 526 541 542 590 597 604 607.

120 మరియు 464

191 279 280 281 290 297 303 334 336 353 364 385 469 544.

రెండు సబ్జెక్టులలో తప్పినవారు:- 15 55 64 87 89 93 127 132 134 135 142 151 158 166 190 207 233 322 342 350 356 470 487 499 511 514 517 518 522 525 540 543 546 557 558 594 615 620.

20 162 197 202 219 223 238 454 629.

56 316 320 321 331 345 409 490 491.

161 167 172 208 361 365 413 425 531 539 582 600 608 627.

228.

288 561.

314 448 458 493 545 628.

ఓవర్సీర్స్ సర్టిఫికెట్ పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 17

హైద్రాబాద్ సాంకేతిక విద్యా బోర్డు గత ఏప్రిల్‌లో జరిపిన ఓవర్సీర్స్ శిక్షణ సర్టిఫికెట్ పరీక్షలో క్రింది నంబర్లు గలవారు కృతార్థులైనారు:

ద్వితీయ శ్రేణి

8.

తృతీయ శ్రేణి

1 3 5 11 13 14 21 22 24 26 27 28 29 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 49 50 54 55 58 59 61 62 63 64.

—

శుభావార్త

ఎస్.ఇ.ఎస్. బ్లాక్ కావలెను

ఆర్యా!

మెదక్ జిల్లాలోని అందోల్ తాలూకాకు చెందిన కొందరు ప్రజలు, అభివృద్ధి పథకాలను గురించి ఉదారతతో విరాళాలు సేకరించగా, పాఠశాలలు, ఆస్పత్రులు, దేవాలయాలు, రోడ్లు మరియు నీటిబావులు తదితర ప్రజాభివృద్ధి సౌకర్యాలను కల్పించడం జరిగినది. కాని ఇట్టి ప్రాంతమున జాతీయ విస్తృతికేంద్రం లేదు.

అందుకు ఇటీవల శంకరంపేటలో మండల కాంగ్రెసు పక్షమున జరుపబడిన కౌలుదార్ల 'మహాసభలో' కూడ ఎస్.ఇ.ఎస్. బ్లాక్ కావాలన్న తీర్మానాన్ని ఏకగ్రీవంగా ప్రజలు చేశారు.

కావున ప్రభుత్వంవారు అతితొందరలోనే శంకరంపేట గ్రామమున జాతీయ విస్తృతి కేంద్రం స్థాపింపజేసి ప్రజలకు సౌకర్యాన్ని సకాలమునకు కలుగునట్లు గావించగలరని ఆశించుచున్నాను.

శంకరంపేట 17-6-58

ఇట్లు బి. తిర్మలరావు.

పాలకుర్తి సంస్కృత పాఠశాల

పాలకుర్తి, జూన్ 17

ఇక్కడి సంస్కృత పాఠశాలలో ఉచిత భోజన వసతి కల్పించి ఈ సంవత్సరము పదిమంది విద్యార్థులను చేర్చుకొననగును. కావ్యనాటకాది సంస్కృత సాహిత్యము, భాషాప్రవీణమున్నగువాటి ఎంట్రెన్సుకోర్సు, వైదికములో "పంచదశకర్మలు"న్ను ఈ పాఠశాలలో చెప్పబడును.

—

విశ్వకర్మ వసతి గృహము

భువనగిరి, జూన్ 17

వెనుకబడిన తరగతులకు చెందిన స్థానిక విశ్వకర్మ హాస్టల్‌లో విశ్వకర్మ విద్యార్థులే కాక, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులెల్లరకు ప్రవేశముండును. మరియు హరిజన విద్యార్థులుకూడ చేర్చుకోబడును.

వసతికోరే విద్యార్థులెల్లరు జూన్ 28 వరకు తమ ప్రవేశ పత్రములు వసతి గృహ కార్యదర్శికి పంపవలయును.

కావలెను

సికింద్రాబాద్‌లో ప్రఖ్యాతి వహించిన వ్యాపార సంస్థలో ఆఫీసు అసిస్టెంటుగా పని చేయుటకు మహిళ కావలెను. పూర్తి వివరములతో దరఖాస్తులు పంపండి.

బాక్స్ నెం. 640.

C/o గోలకొండపత్రిక

A. A.

సవరణ

13-6-58 తేదీన పత్రిక 4వ పేజీలో ప్రకటించిన నేషనల్ ఎగ్జిబిషన్ ప్రకటనలో "లలితకళాఅకాడమి" అనుదానిని లలిత్‌కళా అకాడమిగా సరిదిద్దుకోగలరని మనవి.

దివర్మా ఫార్మసి ప్రై. లిమిటెడ్ పూనా-2

కజ్‌గజ్ ఆయింటు మెంటు

ఈ మందు గజ్జి, మరియు కొన్ని చర్మ వ్యాధులకు పనిబడును. ఇందు యుండునటువంటి మందులు చర్మవ్యాధులను దూరమవు చేసి ఎటువంటి హానికూడా చర్మమునకుకలుగనీయదు అన్ని పుండ్లకు ప్రతి చర్మవ్యాధికి చాలా పనిచేయును.

ప్రతిచోట అమ్మబడును.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

1958-59 సంవత్సరానికి, ఆంధ్ర ప్రదేశ్ స్టేషనరీ శాఖకు టైపింగ్ కంట్రాక్టు కొరకు తి. 5-7-58 తేది మధ్యాహ్నం 12 గంటలవరకు సీలు చేయబడిన టెండర్లు దిగువ సంతకం చేయబడిన వారివల్ల కోరబడుచున్నవి. టెండరు ఫారములు, ఇతర వివరములు సికింద్రాబాదు- 12 లో పోలీసు లైన్సు ఎదుట గల ఆంధ్ర ప్రదేశ్ స్టేషనరీ డైరెక్టరు కార్యాలయంనుండి పొందవచ్చును.

(సం) టి. శేషాచలపతి

స్టేషనరీ డైరెక్టరు.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

సికింద్రాబాద్ డివిజన్‌లోని కొన్ని సెక్షన్లలో వర్షాకాలం రావడంతో 1958 జూన్ 20 వ తేదీ శుక్రవారం [illegible] సమయాలలో బండ్లు నడుస్తాయి.

మీటర్ గేజ

సికింద్రాబాద్ - ద్రోణాచలం సెక్షన్

569 డౌన్ ప్యాసింజర్	85 డౌన్ ప్యాసింజర్			86 అప్ ప్యాసింజర్	568 డౌన్ ప్యాసింజర్
	10-40 పోక	సికింద్రాబాద్		రాక 14-45	
	11-00 పోక	కాచిగూడ		పోక 14-30	
	18-32 రాక	కర్నూల్ టౌన్		పోక 06-17	
17-50	18-42 పోక			రాక 06-07	17-10
19-25	20-05 రాక	ద్రోణాచలం	V	పోక 04-45	15-45

పూర్ణా - పర్భని - పుర్లీ, వైజ్‌నాథ్ సెక్షన్

585 డౌన్ ప్యాసింజర్	587 డౌన్ ప్యాసింజర్		588 అప్ ప్యాసింజర్	588 అప్ ప్యాసింజర్
06-00	12-15 పోక	పూర్ణా	రాక 18-05	17-55
07-15	18-25 పోక	పర్భని	పోక 12-00	17-00
10-40	17-00 రాక	V పుర్లీ-వైజ్‌నాథ్	పోక 07-45	18-40

నిజామాబాద్ - బోధన్ సెక్షన్

578 డౌన్ ప్యాసింజర్	575 డౌన్ ప్యాసింజర్		574 అప్ ప్యాసింజర్	576 అప్ ప్యాసింజర్
09-00	14-45 పోక	నిజామాబాద్	రాక 12-00	18-00
10-15	16-00 రాక	V బోధన్	పోక 10-45	16-45

పూర్ణా - హింగోళి - కన్‌హెర్గాన్ నాకా సెక్షన్

584 అప్ ప్యాసింజర్			583 డౌన్ ప్యాసింజర్	581 డౌన్ ప్యాసింజర్
15-05 పోక		పూర్ణా	రాక 09-05	18-05
17-55 రాక)			(పోక 06-00	14-55
పోక)		హింగోళి	(రాక	14-40
రాక		V కన్‌హెర్గాన్ నాకా	పోక	13-30

మీటర్ గేజ — బ్రాడ్ గేజ

ఆదిలాబాద్ - ముద్ఖేడ్ - పూర్ణా సెక్షన్

	577 డౌన్ ప్యాసింజర్		
ఆదిలాబాద్	పోక 06-00		
ముద్ఖేడ్	పోక 12-45		
పూర్ణా	రాక 14-50		

భద్రాచలం రోడ్డు డోర్నకల్ సెక్షన్

		468 అప్ ప్యాసింజర్
భద్రాచలంరోడ్డు	V	పోక 13-40
డోర్నకల్		రాక 20-00

బ్రాడ్ గేజ

వికారాబాద్ - పుర్లీ - వైజ్‌నాథ్ సెక్షన్

486 అప్ ప్యాసింజర్			465 డౌన్ ప్యాసింజర్
08-50 పోక		వికారాబాద్	రాక యిప్పటికలేదు
10-26 పోక		జహీరాబాద్	పోక 14-47
11-32 పోక		మహమ్మదాబాద్-బీదర్	పోక 13-33
18-00 రాక	V	పుర్లీ-వైజ్‌నాథ్	పోక 06-15

పై మార్పుల ఫలితంగా 85 డౌన్ మరియు 86 అప్ ప్యాసింజర్లు సికింద్రాబాద్- ద్రోణాచలం మధ్య మాత్రమే నడుస్తాయి గనుక సికింద్రాబాద్- బెంగుళూరు సిటి మధ్య నడచే 553 డౌన్ మరియు 554 అప్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు 1, 2 వ తరగతుల పెట్టెలు చేర్చబడును.

సమీప స్టేషన్ నుండి వివరణాత్మకమైన రాక పోకల సమయాల్ని పొందవచ్చును.

సికింద్రాబాద్

17-6-1958.

Edited Printed andPublished by N. NarothamRedd (M A. for the Golkonda Publications Ltd at the GolkondaPatrika Press Hyderabad (A,P)